తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 8096660656

సంపుటి :02, సంచిక : 312 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఫిబ్రవరి 19, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



- ఎక్కడ్నోండి చేసే నేరాలే సవాల్‌గా మారాయి
- సైబర్ నేరాలను అరికట్టేందుకు 7 కొత్త పోలీసు స్టేషన్లు
- సొమ్ము రికవరీలో సైబరాబాద్ పోలీసుల ముందంజ
- ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు
- 'షీల్డ్ 2025'లో కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

## సైబర్ నేరాల నియంత్రణకు
# అధిక ప్రాధాన్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** నేరాల శైలీ మారుతోంది, దానికి అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాల్సి ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణలో ప్రత్యేకంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి అన్నారు. సైబర్ నేరాల పరిష్కారం కోసం హెచ్ఐసిసిలో ఏర్పాటు చేసిన 'షీల్డ్ 2025'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సైబర్ నేరాల్లో కోల్పోయిన సొమ్మును తిరిగి తీసుకురావడంలో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు గత ఏడాది 7 కొత్త పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశాం. ఒకప్పుడు ఇంట్లో ఉండే సొమ్మును దొంగలు దోచుకొనేవారు.. కానీ ఇప్పుడు ఎక్కడి నుంచి దోపిడి చేస్తున్నారో తెలుసు కోవడం కష్టంగా మారిపోయిందన్నారు. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటు చేశాం. సైబర్ నేరాల్లో సొమ్ము రికవరీల్లో సైబరాబాద్ పోలీసులు ముందంజలో ఉన్నారు. అయితే నేరం ఎక్కడి నుంచి ఎవరు చేశారో కనుక్కోవడం పెద్ద సవాలుగా మారింది. నేరాల శైలి మారుతోంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలు, ప్రభుత్వం మారాలని

వివరాలు 2లో

## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా
# జ్ఞానేశ్ కుమార్



- అర్ధరాత్రి దాటిన తరవాత రాష్ట్రపతి ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,18(తెలుగు వెలుగు):** భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి పొద్దుపోయిన తరువాత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయనతోపాటు ఎన్నికల కమిషనర్‌గా వివేక్‌జోషిని నియమించారు. అంతకుముందు నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరిగింది. కేంద్ర హోంమంత్రి

వివరాలు 2లో



## ఢిల్లీ సిఎం ఎంపికపై
# నేడు బిజెపి భేటీ

- పర్వేశ్ వర్మ వైపూ బిజెపి నేతల మొగ్గు
- రేపటి ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఈ నెల 20 ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరనుందని సమాచారం. సిఎం అభ్యర్థి ఎంపిక సోమవారమే జరగాల్సి ఉన్నా..దానిని 19కి వాయిదా వేశారు. బుధవారం జరిగే భేటీలో సిఎం ఎంపిక జరగవచ్చు. 27 ఏళ్ల కలను సాకారం చేసుకుంటూ దేశ రాజధాని దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది భారతీయ జనతా పార్టీ త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ఇన్నేళ్ల తర్వాత అధికారంలోకి వస్తుండటంతో నూతన ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున సినీ తారలు, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.ఫిబ్రవరి 20న

వివరాలు 2లో



## అర్థంపర్థం లేని హామీలతో
# సీఎం గందరగోళం

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు ఖాయం : ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్, 18(తెలుగు వెలుగు): అర్థంలేని హామీలతో సీఎంరేవంత్ ఆయన గందరగోళానికి గురికావడమే కాకుండా, ప్రజలను గందరగోళానికి

వివరాలు 2లో

## కెసిఆర్ హయాంలో
# రైతు దర్జాగా బతికాడు

- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు



**రంగారెడ్డి,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు

వివరాలు 2లో



## ఢిల్లీని వెనక్కి నెట్టిన
# హైదరాబాద్

- పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు
- గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..

## తెలంగాణ ప్రభుత్వం
# రైతులకు శుభవార్త

- పంటల రక్షణకు మరో పథకం
- పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం పెట్టో యోచన
- డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు

వివరాలు 2లో

## మనీ కోసమే
# మల్టీ స్పెషాలిటీలు




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నిజామాబాదు:** దేవుడు ఎక్కడ ఉంటాడో కూడా తెలియదు ఆ దేవుడు రూపంలో డాక్టర్లను పోలుస్తారు కానీ అదే ఆసరాగా చేసుకుని డాక్టర్లు పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు దేవుడు అనే నినాదం ఆనాటి నానుడి నేడు మని సంపాదించే వాడే డాక్టర్ అన్న రీతిలో తయారయ్యింది ఈ మల్టీ స్పెషాలిటీల ఆస్పటల్ నిర్వాహకం మల్టీ స్పెషాలిటీల పేరుతో వేలాది రూపాయలు పేదల నుండి దోపిడికి పాల్పడుతున్నా రంటే ఏ స్థాయిలో ఉందో ఇట్లే అర్థమవుతుంది ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దావకానకు అనేవారు కానీ ఇప్పుడు అదే పాట వద్దు బిడ్డో ప్రైవేటు హాస్పిటలకు అనే స్థితికి దిగజారిపో తున్నాయి ప్రైవేట్ హాస్పిటల్ లు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ఈ హాస్పిటల్ లపై నియంత్రణ లేకపోవడం వారికి



ఆడిందే పాట పాడిందే పాటగా మారిందివైద్యో నారాయణో హరి అన్నారు. పెద్దలు ఇప్పుడు దానికి విరుద్ధంగా ధనం వైద్య నారాయణోహరిగా మారింది.పేషెంట్ ప్రాణాలు కాదు వారికి పైసలే ముఖ్యం ఆదివారం నాడు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం

**తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా మీనాక్షి నటరాజ్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో వైద్య సేవలు అందిస్తున్న సన్ రైస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాకం వినడానికి వింతగా ఉంది. వివరాల్లోకి వెళితే భీంగల్ మండలంలోని పూరనిపేట్ గ్రామానికి చెందిన మృతురాలి పేరు ఎర్రగుంట గంగమ్మ ఈమెకు సంతానం ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. సన్ రైస్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం తీసుకెళ్తే 12 గంటల వ్యవధిలోనే 60 వేల రూపాయలు చెల్లించాలని మృతురాలి కుటుంబాన్ని హాస్పిటల్ సిబ్బంది వేధించిన వైనం మృతురాలు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న చివరి దశలో పూర్తిగా డబ్బు చెల్లించే వరకు

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం


## కేంద్ర ఎన్నికల ప్రధానాధికారిగా జ్ఞానేశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా నూతన కమిటీ నియామకం చేస్తున్నదని, సుప్రీంకోర్టులో తీర్పు వచ్చే వరకు ఓపిక పట్టాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయినప్పటికీ నూతన సిఇసిగా జ్ఞానేష్ కుమార్ నియామకానికే కేంద్రం మొగ్గుచూపింది. 2029 జనవరి 26 వరకూ ఆయన సిఇసిగా కొనసాగనున్నారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ పదవీ కాలం మంగళవారంతో ముగిసింది. జ్ఞానేష్‌కుమార్ కేరళ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐఎఎస్ అధికారి. అంతకుముందు ఆయన హోం మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలోని సహకార, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖల కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌తోసహా అయోధ్య కేసుపై సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించిన విషయాలను చూసేందుకు హోం మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి ఆయన నేతృత్వం వహించారు.

## ఢిల్లీ సిఎం ఎంపికపై నేడు బిజెపి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు భాజపా వర్గాలు వెల్లడించాయి. ప్రఖ్యాత రామ్‌లీలా మైదాన్‌లో జరిగే ఈ వేడుకకు కమలదళం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రమాణ స్వీకారానికి ముందు ప్రముఖ కళాకారులతో సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించనుంది. ఇక, 50 మంది సినీతారలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ఇతర దేశాల దౌత్యవేత్తలు, 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంలు, కేంద్ర మంత్రులు, భాజపా అగ్రనేతలు ఈ కార్యక్రమానికి హాజరవు ఉతన్నట్లు సమాచారం. వీరితోపాటు దిల్లీకి చెందిన పలువురు రైతులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా బాగేశ్వర్ ధీరేంద్రశాస్త్రి వంటి ఆధ్యాత్మిక గురువులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నట్లు భాజపా వర్గాలు పేర్కొన్నాయి. 8న వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో భాజపా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి 10 రోజులు అవుతున్నా నూతన ముఖ్యమంత్రి ఎవరనేది ఇంకా తేల్చలేదు. మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్‌వర్మ పేరు సీఎం రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయన తాజా ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై విజయం సాధించారు. బుధవారం భాజపా శాసనసభాపక్ష భేటీ జరగనుంది. అందులో కొత్త సీఎంతో పాటు కేబినెట్ మంత్రులను ఎన్నుకోనున్నారు. దీంతో లాంఛనం పూర్తి కానుంది. ఆ తరవాత సిఎం గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది.

## జెఎన్‌టీయూ విసిగా కిషన్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):**తెలంగాణ ప్రభుత్వం జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి వీసీని నియమించింది. వైస్ ఛాన్సలర్ గా టీ కిషన్ కుమార్ రెడ్డిని నియమించింది. వీసీ నియామకానికి సంబంధించిన ఫైల్ పై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జేఎన్‌టీయూ వీసీగా కిషన్ కుమార్ రెడ్డి.. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక పక్రియ వాయిదా పడింది. తాజాగా జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి పూర్తిస్థాయి వీసీని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం లో పలు యూనివర్సిటీలకు ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ల స్థానంలో రెగ్యులర్ వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వేములవాడ ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శివరాతరి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ అధికారులు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఉత్సవాలకు రావాలని వేడుకున్నారు.

## స్టార్టప్‌లకు తెలంగాణ ప్రోత్సాహం

### - గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందం

**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):**స్టార్టప్ ల అభివృద్ధికి ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్ కు చెందిన గోయాస్ హబ్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్‌ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ పౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి.

## సైబర్ నేరాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సిఎం రేవంత్ అభినందించారు. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఎఐ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ అని అన్నారు. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని సిఎం అన్నారు. ఈక్రమంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైం ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చూడాల్సి ఉందన్నారు. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్ తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదామని అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. 'సాంకేతికతతో మరిన్ని అవకాశాలు లభిస్తాయి. అయితే దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డీప్‌ఫేక్, ర్యాన్సమ్‌వేర్, మాల్‌వేర్ వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. సాంకేతికత రెండు వైపులా పదును ఉన్న కత్తిలాంటిది. సైబర్ దాడుల వల్ల ఎన్నో వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఎయిమ్స్‌పై సైబర్ దాడి జరిగింది. అమెరికాలో జరిగిన సైబర్ దాడితో విమాన రాకపోకలు స్తంభించాయి. సైబర్ నేరాల వల్ల రూ.15 వేల కోట్లను భారత్ నష్టపోతోంది' అని మంత్రి అన్నారు. 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు ఈ కాన్‌క్లేవ్‌కు హాజరు కావడం ఆనందంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 'సైబర్ నేరాలు యూనివర్సల్ ఛాలెంజ్‌గా మారాయి. వీటిని అరికట్టేందుకు ఈ కాన్‌క్లేవ్ ఒక మంచి వేదిక. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతిష్ఠాత్మక సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితనానికి కేంద్రం అవార్డులు కూడా ఇచ్చింది. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లు సీజ్ చేస్తాం. రూ.183 కోట్లను 18 వేల మంది బాధితులకు అందించాం' అని వివరించారు. ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుంచి పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ఇంత విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. 2024లో సైబర్ నేరాల్లో కాజేసిన రూ.350 కోట్లను సీజ్ చేశామని.. అందులో రూ.183 కోట్లు 18 వేల మంది బాధితులకు అందించామని పేర్కొన్నారు.

## అర్థంపర్థం లేని హామీలతో సీఎం గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

గురిచేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఈటెల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బీజేపీకి మద్దతు పలుకుతున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పీఆర్సీ ఏమైంది... డీఏలు ఏమయ్యాయని నిలదీశారు. సీపీఎస్ విధానంపై ఎటువంటి నిర్ణయం తీసుకున్నారని అడిగారు. గతంలో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపిస్తే ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశం సుభిక్షమని.. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేస్తామని ఉపాధ్యాయులు చెబుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయలకు అండగా ఉంటామని.. సమస్యల పరిష్కారానికి కొట్లాడతామని స్పష్టం చేశారు. కులాన్ని విస్మరించలేమని.. కుల గణన జరగాలన్నారు. కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే అధికారికంగా లెక్కలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రతి నిర్ణయం బూమరాంగ్ అవుతోందన్నారు. 2011 జనాభా లెక్కలకు ఇప్పటి లెక్కలకు పొంతన లేకుండా చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని.. డ్రామా కంపెనీలా చేయవద్దని హితవుపలికారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ దేశంలో ఎన్నడైనా ఎక్కడైనా కాంగ్రెస్ బలహీన వర్గాలకు పదవులు కట్టబెట్టిందా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో లేదా ఇప్పుడు బలహీన వర్గాలకు చెందిన నేతలు ముఖ్య మంత్రులయ్యారా అని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకుకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. కానీ.. రాష్ట్ర ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, లగచర్ల భూములు ఇలా ప్రతి విషయంలోనూ రేవంత్ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే రోజులలలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, కొట్లాడతామని ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## ఢిల్లీని వెనక్కి నెట్టిన హైదరాబాద్

**● పెరుగుతున్న అంతర్జాతీయ పెట్టుబడులు ● గ్రామీణ ప్రాంత ప్రజలూ నగరబాట..**



**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నగరం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హైదరాబాద్‌లో సెటిల్ అవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు కూడా నగరబాట పడుతున్నారు. నగరంలో మెరుగైన ఉపాధి అవకాశాలు ఉండంటతో సిటీలో సెటిల్ అయ్యేవారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దీంతో హైదరాబాద్ నగర జన సాంద్రత పెరిగుతోంది. జన సాంద్రత విషయంలో తాజాగా దేశ రాజధాని ఢిల్లీని హైదరాబాద్ వెనక్కి నెట్టింది. తెలంగాణ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్-2024 నివేదిక గణంకాలు వెల్లడించింది. నగరంలో చదరపు కిలోమీటరుకు 18,161 మంది జనాభా సాంద్రత ఉన్నట్లు వెల్లడించింది. ఈ సంఖ్య రాజధాని ఢిల్లీలో చదరపు కిలోమీటరుకు 11,313 మాత్రమే ఉన్నట్లు పేర్కొంది. జన సాంద్రత విషయంలో ఇండియాలో ముంబై తొలి స్థానంలో ఉంది. అక్కడ చదరపు కిలోమీటరుకు 28,508 ఉన్నట్లు గణాంకాల ద్వారా వెల్లడైంది. ప్రపంచంలో అత్యంత జనసాంద్రత కలిగిన నగరంగా ఫిలిప్పీన్స్‌లోని మనీలా నిలిచింది. అక్కడ ఒక చదరపు కిలోమీటరులో 43,079 మంది నివసిస్తున్నారు. అయితే వేగవంతమైన పట్టణీకరణ ఓ సవాల్ లాంటిదేనని నిపుణులు అంటున్నారు. అది రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిందని చెబుతున్నారు. జనాభా పెరుగుదలతో ఓ వైపు హైదరాబాద్ నగరం వృద్ధి పథంలోకి వెళ్తున్నా.. అదే సమయంలో అందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించటం ప్రభుత్వానికి శక్తికి మించిన పని అంటున్నారు. పెరగుతున్న జనాభా మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలు, ఇండ్ల నిర్మాణంపై ఒత్తిడిని పెంచుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఓ వైపు హైదరాబాద్ నగరంలో జన సాంద్రత పెరుగుతుండగా.. తెలంగాణలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. 2011 జనాభా లెక్కల డేటా ప్రకారం.. రాష్ట్ర జనాభా 3.5 కోట్లుగా ఉంది. తెలంగాణ మ్నొత్తం 1,12,077 చదరపు కిలోమీటర్ల భౌగోళిక విస్తీర్ణాన్ని కలిగి ఉంది. చదరపు కిలోమీటరుకు 312 మంది జనాభా సాంద్రతను కలిగి ఉంది. 2031 నాటికి ఇది మరింత తగ్గే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో యువ జనాభా కూడా తగ్గుతున్నట్లు అంచనా వేస్తున్నారు. 2031 నాటికి 39 ఏళ్ల వయస్సు లోపు ఉన్నవారి జనాభా 0.23 శాతం తగ్గే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదే సమయంలో 40 ఏళు పైబడిన వారి సంఖ్య పెరుగుతుందని.. దీని కారణంగా రాష్ట్రంలో వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ అంశం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

## తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

## కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు

(మొదటి పేజీ తరువాయి)

గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగి ంచారు. సొంత నియోజ కరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు. రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు దిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## మనీ కోసమే మల్టీ స్పెషాలిటీలు

(మొదటి పేజీ తరువాయి)

పేషెంట్‌ని ఇవ్వని వైనం డబ్బు చెల్లించిన తర్వాత బలవంతంగా అంబులెన్స్ లోకి ఎక్కించిన హాస్పటల్ సిబ్బంది ఎక్కించి ఇక్కడ నుండి తీసుకు వెళ్ళమని ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న డబ్బులే ముఖ్యమని చేతులు దులుపుకున్న సన్ రైస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు ముందు పైసా పేకా తమాషా దేకొ లేదంటే రోగినీ ఇక్కడి నుంచి కరాకండిగా తరలించుకోవచ్చని తేల్చి చెప్పారు. పుట్టగొడుగుల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో పేరిట లక్షల్లో డబ్బు దోచుకోవడమే వారి లక్ష్యం హాస్పిటల్లో నిర్లక్ష్యానికి బలవుతున్న రోగులను నిలువు దోపిడీ చేసి తీసుకు వెళ్ళమని అంటున్న హాస్పిటల్లు కోకోల్లలు అధికార యంత్రాంగం ఇకనైనా నిద్ర మత్తు వదిలి ఇలాంటి హాస్పిటల్స్ పై మరియు ఆర్,ఎంపిల పి,ఎంపిల డాక్టర్లను ఏజెంట్లుగా నియమించి మా హాస్పిటల్కు పేషెంట్ ను తీసుకొస్తే 30% 40% 50% లుగా కమిషన్లు ఇస్తామని లక్షలకు పడగలెత్తుతున్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ పై చర్య తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ కు విన్నవించుకున్న రోగి తరపు బంధువులు డాక్టరు ఒకలా చెప్తారు మేనేజ్మెంట్ మరోలా చెబుతుంది. పేషెంట్ ప్రాణాపాయ స్థితిలో ఉన్న పట్టించుకోని డాక్టర్లు వారికి డబ్బే ప్రాముఖ్యం డబ్బులు పూర్తిగా చెల్లించిన తర్వాత రోగిని తీసుకువెళ్లండి గ్యారంటీ లేని చికిత్సలు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎందుకు మరి ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న అందని ద్రాక్ష గా వ్యవహరిస్తున్న మల్టీస్పెషల్టి ఆసుపత్రులు ఆస్పత్రి సిబ్బందితో వాగ్వాదానికి దిగిన రోగి బంధువులు చివరికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్ ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రక్రియలో సన్ రైజ్ ఆసుపత్రి వారు నాలుగు గంటలు కాలయాపన చేయడం వలన రోగి తుది శ్వాస విడిచేలా చేశారు. ఈ సన్ రైజ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంపై స్థానిక డాక్టర్లపై మేనేజర్లపై చర్య తీసుకోవాలని రోగి బంధువులు మీడియా తరఫున ఆస్పత్రి పై కఠిన చర్యలు తీసుకొని మాకు తగు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకొని ఇలాంటి హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం మాకు తగు న్యాయం చేయాలని మృతురాలి బంధువులు అంటున్నారు.

## కుంచించుకు పోయిన బతుకమ్మ కుంట

**● ఆక్రమనలతో ఆనవాళ్లు మాయం ● పునరుద్ధరణ పనులు చేపట్టిన హైడ్రా**




**హైదరాబాద్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** అంబర్ పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణన పనులను హైడ్రా మొదలు పెట్టింది. పునరుద్ధర లో భాగంగా మంగళవారం బతుకమ్మ కుంటలో హైడ్రా పూడిక తీత పనులు చేపట్టింది. ఇందులో భాగంగా కుంటలో జేసీబీతో కొంత మేర మట్టి తీయగానే నీళ్లు బయటకు వచ్చాయి. గతంలో ఇక్కడ చెరువు ఉండటం వల్లనే నీళ్ళు బయటపడ్డాయని హైడ్రా అధికారులు చెబుతున్నారు. అంబర్ పేట మండలం బాగ్ అంబర్ పేట్ లోని సర్వే నంబరు 563 లో 1962- -63 లెక్కల ప్రకారం 14.06 ఎకరాల విస్తీర్ణంలో బతుకమ్మ కుంట ఉంది. బఫర్ జోన్ తో కలిపి మొత్తం16.13 ఎకరాలు. అయితే తాజా సర్వే ప్రకారం అక్కడ 5.15 ఎకరాలు మాత్రమే మిగిలింది. దీన్ని హైడ్రా పనరుద్దరిం చేందుకు చర్యలు చేపట్టింది. ఇక్కడ ఉంటున్న వారికి సమస్య లేకుండా చెరువును పునరుద్ధరించనున్నారు అధికారులు. బ్యూటిఫికేషన్?చేపట్టనున్నారు. ఒకప్పటి ఎర్రకుంటనే కాలక్రమంలో బతుకమ్మ కుంటగా మారిందని స్థానికులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డులు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. కాలక్రమంలో బతుకమ్మకుంటలో చెత్త, నిర్మాణ వ్యర్థాలు పోయడంతో చెరువు ఆనవాళ్లు లేకుండా పోయిందంటున్నారు. అంబర్?పేట పరిధిలోని బతుకమ్మ కుంట స్థలం తమదేనంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 జనవరి 8న హైకోర్టు కొట్టేసింది. హైడ్రాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో హైడ్రా పునరుద్ధరణ చర్యలు చేపట్టింది.

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,ఓబీసీ మోర్చా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, గా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ దుర్గ ప్రసాద్‌ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూకట్‌పల్లి నూతన సిఐ రాజేష్‌కు శుభాకాంక్షల వెల్లువ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజేష్ ను మంగళవారం భారతీయ జనతా పార్టీ నేతలు కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సంక్షేమ సంఘాలు ప్రతినిధులు,ప్రజలు నేరాల నియంత్రణకు సహకరించాలని సిఐ సూచించారు. అదే విధంగా ఎస్సై సతీష్ రెడ్డి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాసజెర్ రెడ్డి నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్.వేణుగోపాల్, బి.కరుణాకర్ పాల్గొన్నారు.

## జ్ఞాన్ వికాస్ పాఠశాలలో ప్రజాస్వామ్య అవగాహన



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 18:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని జ్ఞాన్ వికాస్ పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిపాలన, ఎన్నికల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బస్వరాజ్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి ప్రజాస్వామ్య విలువలు అవగాహన అవసరమని, మంచి నాయకుడిని గుర్తించి ఓటు వేయాలని సూచించారు. అలాగే, డబ్బు కోసం ఓటు అమ్ముకోవద్దని, పోటీదారులు రాజ్యాంగబద్ధమైన అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించిన విద్యార్థి ఎన్నికల్లో ఆరవ తరగతి విద్యార్థి ఎమ్. సాయిరమ్య విజయం సాధించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ బాపురెడ్డి, ఉపాధ్యాయులు ధన్ రాజ్, శంకర్, లక్ష్మణ్, ఉమాకాంత్, అంబికా, అర్చన, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## దాత్రిని అభినందించిన గాంధీ







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** డబ్బులు ఎవరైనా సంపాదిస్తారు కానీ వాటిని పేద ప్రజల కోసం ఖర్చుపెట్టి దాతృత్వం ఉండాలి ఆ దాతృత్వమే నిమ్మల దాత్రి గౌడ్ కాలనీలా అభివృద్ధి కోసం సొంత డబ్బులు ఖర్చు పెట్టడం ఎంతో అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.హఫీజ్ పేట్ యువ నాయకులు నిమ్మల దాత్రీనాథ్ గౌడ్ జనప్రియనగర్ కాలనీ ఫేజ్ 1, 2 అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు తన స్వంత నిధులు వెచ్చించి కాలనీలో దాదాపు 32 సీసీ కెమెరాలను అమర్చడం జరిగింది.అలాగే శేరిలింగంపల్లి శాసనసభ్యులు,పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీతో కలిసి ప్రారంభించారు.ఎంఎల్ఏ గాంధీ మాట్లాడుతూ... ఇంత చిన్న వయసులోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దాత్రినాథ్ గౌడ్ అందరికీ ఆదర్శం అని అన్నారు.ఇలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తులో ఉన్నత స్థితికి రావాలి అని కొనియాడారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మియాపూర్ ఎస్సై, జనప్రియనగర్ ఫేజ్ 1 ప్రెసిడెంట్ జయసూర్య,మల్లికార్జున్, సుధాకర్ దాస్, ఫేజ్ 2 ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, జనప్రియ అపార్టుమెంట్స్ ఫేజ్ -1 ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో డిపో కోసం ఏర్పాటు చేసిన స్థలంలో బస్ డిపో ఏర్పాటు చేయండి...

### - బిజెపి నేత ఆకుల సతీష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్టలో నూతన బస్ డిపో ఏర్పాటు చేసేందుకు కావాల్సిన స్థలం, నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి నేత ఆకుల సతీష్ మంగళవారం ఐపీఎస్ అధికారి సజ్జనార్ కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం 2017 ఎంపీ ఎన్నికల సందర్భంగా కేటీఆర్, ఎమ్మెల్యే వివేక నంద గౌడ్ జగద్గిరిగుట్ట లో బస్ డిపో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారనీ, తక్షణమే బస్ డిపో ఏర్పాటు కావలసిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూకుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధిలో జగద్గిరిగుట్ట బస్టాండ్ ఉదయం సాయంత్రం ట్రాఫిక్ రద్దీ వల్ల జిల్లా, లోకల్ బస్సుల ఇరుకైన రోడ్లు వచ్చి వెళ్లడం, పార్కింగ్ లేకపోవడం బస్సులు ఎక్కువ అవ్వడం వల్ల ప్రజలకు ప్రయాణికులకు నరకప్రాయంగా మారిందన్నారు. జగద్గిరిగుట్ట బస్టాండ్ నుండి తెలంగాణ వివిధ జిల్లాలకు రోజుకి 80 బస్సులు వచ్చి వెళ్తుంటాయనీ అంతేకాకుండా రాత్రిపూట దాదాపు 40 బస్సులు పార్కింగ్ చేసుకోవడానికి బస్టాండ్లో స్థలం లేకపోవడం వల్ల పక్కనే ఉన్న కొండపై ఎలాంటి మౌలిక వసతులు లేకుండా డ్రైవర్లు, కండక్టర్లు బస్సులు పార్కింగ్ చేసుకొని నానా రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాకుండా లోకల్ బస్సులు రోజుకి 100 ట్రిప్పులు రావడం ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమయంలో ప్రజలకి ఆర్టీసీకి ఇబ్బంది కలుగుతుందనీ కావున బస్ డిపో కోసం సర్వేనెంబర్ 50లో 10 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని కలెక్టర్ కి లెటర్ రాయాలని, నూతన బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు ప్రభుత్వం కేటాయించే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అధికారి సజ్జనార్ను వ్యక్తిగతంగా కలిసి, పరిస్థితి వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ స్థలం కేటాయింపు కోసం కలెక్టర్ లెటర్ రాస్తామని, స్థలం కేటాయించిన వెంటనే బస్ డిపో నిర్మాణానికి త కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయం: కూన సత్యం గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమగ్ర కుల సర్వే నిర్వహించి ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశానికి దిశా నిర్దేశంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే ప్రథమంగా మొదలుపెట్టి రికార్డ్ సృష్టిస్తూ విజయవంతంగా పూర్తి చేసిన బీసీ కుల గణన సర్వే అట్లా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ లు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోన సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కుల జన గణన ద్వారా ఓబీసీల సాధికారత, అభివృద్ధి కోసం, 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు తీసుకోవాటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చాం...

- ఈవీ వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలి...
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు, ఉదారత నిర్ణయాలతో రాష్టంలో ఈవీ వాహన యుగం రాబోతుందనీ ఇవి వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సూచించారు.న్యూ బోయిన్ పల్లిలోని నెక్స షోరూంలో ఈ విటారా ఎమ్మెస్ ఐ ఎల్. మొదటి ఎలక్ట్రికల్ కారును టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మంగళవారం ఆవిష్కరించారు. జనరల్ మేనేజర్ సురేష్ బాబు, సీఈఓ హరేరామ సింగ్, సీనియర్ మేనేజర్ రమణ రెడ్డి, రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారుల్ని ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళ కొనుగోలు క్రమంగా పెరుగుతోందని,పెట్రోల్, డీజిల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోందంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అముల్లోకి తెచ్చిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రోడ్ టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనుందన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్‌లో నివసించే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య చాలా తీవ్రంగా మారిందని, హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు, విధానాలు తీసుకుంటుందో ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ప్రోత్సహించడానికి అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కృష్ణ రాజ్ పుత్, హేమంత్, గజానంద్ శేఖర్, రాము గౌడ్ మరియు నెక్స షో రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూత ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి...

- ముఖ్యమంత్రి సహాయనిధి అందజేసిన బండి...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేదలకు చేయూత ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సద్వినియోగపరచుకోవాలని కుకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజక వర్గం మూసాపేట్ లో నివాసం ఉండే , భూసాని శ్రావణి ఎర్రమంజిల్ లోని ఏఐజి హాస్పటల్ లో చేరి చికిత్స పొందడం జరిగింది. చికిత్స అనంతరం వారు కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావుని వారి కార్యాలయంలో సంప్రదించగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు చెక్కులు 54 500,(21000ం33500) రూపాయలు మంజూరు అయినవి. ఈ చెక్కులను బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గుప్తకి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావులకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, శివా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీలు తీస్తే తీయండి... నా ఫ్లెక్సీలు మాత్రం తియ్యకండి ప్లీజ్

- కూకట్పల్లి ఎమ్మెల్యే బెదిరింపుల ధోరణి...
- కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం యుగంధర్ రెడ్డి



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలను తీస్తే తీయండి కానీ ఈనెల 19న తన జన్మదినం సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను మాత్రం తియ్యొద్దని దయచేసి ప్రాధేయపడుతున్నానని చెప్పకనే చెబుతున్నడు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ ఎద్దేవా చేశాడు. ఫ్లెక్సీల తొలగింపు విషయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న అధికారులను ఒక ఎమ్మెల్యేగా ఉండి నోటికి వచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అధికారులు వాళ్ళ విధులు నిర్వహించనీయకుండా ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఫ్లెక్సీల తొలగింపుకు సంబంధం లేదనీ ఫ్లెక్సీల కు సంబంధించిన చట్టం గురించి బిఆర్ఎస్ ప్రభుత్వమే గత పదేళ్లలో ఒక్కటి కూడా ఉండకుండా తిగించిందని చెబుతున్న ఎమ్మెల్యే, మరి ఇప్పుడు ఫ్లెక్సీల తొలగింపుకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేక పోతున్నాడని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు.



## పేరాబత్తులకు పట్టభద్రులు పట్టంకట్టండి

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి నేతలు ప్రచారం నిర్వహించారు.మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆరికరేవుల,మెల్లూరు గ్రామాల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించినట్టు బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కూటమి నేతలు తెలిపారు. నాని, రెడ్డి శ్రీనివాసరావు, చవ్వాకుల బాబు,సతీష్, వికాస్, ముమ్మిడి వీర్రాఘవులు,దుళ్ళ నాగబాబు, బదిరెడ్డి శీను, ఇంకా పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 18:** రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20తేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు.కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050, కో చైర్మన్ బొడ్డం అంజిరెడ్డి 9949681986, కనపర్తి శ్రీనివాస్ 9849366019, మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాకు బయలుదేరిన రాజారాంతాండ భక్తులు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఫిబ్రవరి 18:** ఉత్తరప్రదేశ్ లోని అలహాబాద్ వద్ద జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది వరకు జరుగుతున్నా ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా దర్శనానికి పాల్గొనడానికి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్, నియోజకవర్గం కంగ్టి మండలం పరిధిలోని రాజారాంతాండ గ్రామము నుండి భక్తులు మంగళవారం రోజున మహా కుంభమేళా దర్శనానికి జై శంభో జై జై శంభో ఓం నమశ్శివాయ, జై శ్రీ రామ్ జై జై శ్రీరామ్ అంటు నామస్మరణ చేసుకుంటూ ప్రయాగ్ రాజ్, అయోధ్య, ఉజ్జయిని ఓంకారశ్వర్,బృందావనం, వంటి తదితర దేవాలయం దర్శనానికి బయలుదేరినారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ పర్శురామ్, రవిందర్, డీలర్, జాదవ్ రవీందర్, జాదవ్ రమేష్, రాథోడ్ రవీందర్, జాదవ్ రఘునాథ్,లాకావత్ బాబు, జాదవ్ నివాస్, రాథోడ్ శివాజీ రాథోడ్ రమేష్, జాదవ్ గణేష్,చౌహన్ నాందేవ్, తదితరులు కుంభ మేళకు బయలుదేరారు



## కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టండి...

● నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పుట్టినరోజు బుధవారం చెరుగనున్న నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని కూకట్పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కృష్ణారావు కుటుంబ సమేతంగా మహా కుంభమేళ యాత్రకు వెళ్లారని కావున బుధవారం అందుబాటులో ఉండర నీ అందువల్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాల ద్వారా సోషల్ మీడియా ద్వారా మీ యొక్క శుభాకాంక్షలు తెలియజేసుకోవాలని సతీష్ అరోరా చెప్పారు.

## బాలానగర్ డివిజన్ నవజీవన్ నగర్ కాలనీలో శ్రీ సిద్ధి బుద్ధి సహిత విజయ గణపతి ప్రతిష్టాపన...

● ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఇన్ నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ లోని నవజీవన్ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి సహిత శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్ల ఆలయమునందు నూతన శ్రీ సిద్ధి బుద్ధి సహిత విజయ గణపతి ప్రతిష్టాపన సహిత ఆవాహిత ఉమామహేశ్వర శ్రీ బాల త్రిపుర సుందరి, పంచముఖి ఆంజనేయ స్వామి వారి అష్టదశ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్న విగ్రహ దేవత మూర్తుల దివ్యదర్శనమును గావించి వారి కృప కటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం ఆలయ అభివృద్ధిలో తన సహకారం అందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ వేదఆశీర్వచనం ఇవ్వగా, కాలనీ అధ్యక్షులు తాంద్ర అరుణ్ బాబు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర రెడ్డి, బాలనగర్ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్, డివిజన్ నాయకులు శ్రీశైలం, శ్రీనివాస్, నవజీవన్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి టీవీ భాస్కర్ రెడ్డి, సభ్యులు శ్రీరామమూర్తి, రాజ్ కుమార్, శ్రావణ్ కుమార్, వెంకటస్వామి, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 18:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావవసంత సురేష్ హాజరైనారు.. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగాఉండి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నారని, ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అదైర్యపడవద్దని ఆమె అన్నారు.. అనంతరం అందరికీ అన్నదానము పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, మండల నాయకులు, మండల మహిళా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ శాఖ మహిళా సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో సీఐ, కానిస్టేబుల్స్..!

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి మక్తల్:** సమాజంలో ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన పోలీసులే అవినీతి చరిత్ర హీనులుగా మూటగట్టుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు మరోసారి పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడడం తాజాగా వెలుగులోకి వచ్చింది.నారాయణపేట జిల్లా మక్తల్లో సీఐ, ఇద్దరు కానిస్టేబుల్స్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఓ కేసులో రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులకు మక్తల్ సీఐ చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు శివారెడ్డి, నరసింహాను రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. భద్రాద్రి జిల్లాలో మరో ఘటనలో ఫారెస్టు రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు ఏసీబీకి దొరికారు. అటవీ భూమి నుంచి మట్టి తవ్వుకునేందుకు రైతునుండి రూ.30 వేలు లంచంగా సిబ్బంది అడిగారు. దీనిపై సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం ఇల్లెందు మండల కొమరారం ఫారెస్టు రేంజ్ ఆఫీసులో దాడులు జరిపారు.




## కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 18:** మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 28 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, గ్రామా పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధోబస్తు నిర్వహించాలన్నారు. మధ్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బద్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలుసహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు.గుండంలో క్లోరినేషనను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న గ్రామ సేవకులు, పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బద్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబద్రతలు పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, వైద్యాధికారి శరీపొద్దిన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్రెడ్డి, పరమేశ్వర్రెడ్డి, సీతారామరావు, కందుకూరి రవిందర్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు

## ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను పరిశీలించిన మానిటరింగ్ టీం...

● ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య... జిల్లా మానిటరింగ్ కమిటీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ ఫిబ్రవరి 18:** రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు కష్టపడి చదివి దైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్, వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్, ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## శంకరపల్లి మండల విఆర్ఓ సంఘం మాజీ అధ్యక్షుని మనుమల పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్,,



**తెలుగు వెలుగు ఫిబ్రవరి 18శంకరపల్లి:** విఆర్ఓ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి మనుమ ల పుట్టు పంచల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, విప్ మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ చంద్రశేఖర్,మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, గంప గోవర్ధన్, ఇంద్ర ట్రస్ట్ చైర్మన్ బి ఆర్ ఎస్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, టీ పి సీ సీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శంకర్పల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్ కుమార్,రంగారెడ్డి జిల్లాలో నాయకులు,అధికారులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పదవిని అడ్డుపెట్టుకొని రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు...

**● ఈ ప్రభుత్వంలో ఆడబిడ్డలు పుస్తెలు అమ్ముకునే స్థితికి వచ్చింది: కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి రేవంత్ రెడ్డికి ఎలాంటి పట్టింపు లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు. ఎన్నికల తర్వాత కల్వకుర్తి ప్రాంతంలో దాదాపు 1000 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సంపాదించిన్రన్న కేటీఆర్, ఆ భూముల రేట్లు పెంచుకోవడానికే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. ఇవాళ అమన్ గల్ లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, రేపటి రోజున ఆడబిడ్డల పుస్తెల తాళ్లు కూడా తెంపుకుపోయే దరిద్రపు పాలన రాష్ట్రంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజలను విజయవంతంగా మోసం చేస్తున్న రేవంత్ కు బుద్ధి చెప్పే పని కల్వకుర్తి నుంచే మొదలుకావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి దొంగ హామీలు 420 దొంగ హామీలు ఇచ్చి నంగనాచి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు.కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఎవరికి న్యాయం చేయలేదు. అక్కడ ఎవరికి రైతుబంధు రాలేదు. రుణమాఫీ కాలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వలేదు. ఆడబిడ్డలకు 2500 రూపాయలు కూడా ఇవ్వలేదు.సొంత నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదు. పుట్టి పెరిగిన పిల్లనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కూడా ఒక్క రూపాయి పని చేయలేదు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక రాజు లాగా రైతు ఎవరి దగ్గర చేయి చాపకుండా బ్రహ్మాండంగా బతికిండు.పదేళ్లు మోటార్లు కాలలేదు. ట్రాన్స్ఫార్మర్లు పేలలేదు. పదేళ్లు రైతులు ఎవరి దగ్గర అప్పులు అడిగే పరిస్థితి లేకుండే. నాట్లేసే టైం కి టింగు టింగు మని రైతుబంధు పైసలు పడుతుండే.టకీ టకీ మని రైతు భరోసా ఇస్తనని రేవంత్ రెడ్డి గప్పాల్ కొట్టిండు. కానీ రూపాయి కూడా ఇవ్వలేదు.కెసిఆర్ కంటే ఎక్కువగా రైతు భరోసా 15000 ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు కానీ 10 శాతం మంది రైతులకు కూడా ఇవ్వలేదు.సోనియా జన్మదినం సందర్భంగా రుణమాఫీ ఒకేసారి రెండు లక్షలు చేస్తానని చెప్పిండు. కానీ ఇప్పటివరకు చారన రుణమాఫీ కూడా చేయలేదు.500 బోనస్ 10% మంది కూడా పడలేదు. ఆడబిడ్డలకు అరచేతిలో స్వర్గం చూపించిండు.పిల్లనిచ్చిన అత్తగారి ప్రాంతంలోనీ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రతినెలా 2500 రూపాయలు ఇస్తున్నాడేమో అనుకున్నా. అయితే అత్తగారి ప్రాంతాన్ని కూడా మోసం చేసిండు.ఈ 14 -15 నెలలు 35 సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టడంతోనే రేవంత్ రెడ్డికి సరిపోయింది. కానీ ఢిల్లీ నుంచి 35 పైసలు కూడా తేలేదు.కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రివర్స్ మైగ్రేషన్ తో వేరే రాష్ట్రాల కూలీలు పాలమూరుకు వచ్చి పనిచేసేవారు.మొన్న తలుపులు ఎత్తుకుపోయిండు. నిన్న స్టార్టర్లు ఎత్తుకుపోయిండు. ఇక రేపు మీ పుస్తెలతాడు కూడా రేవంత్ రెడ్డి ఎత్తుకుపోతడు.రేవంత్ రెడ్డి దొంగ అని ఎలక్షన్ల ముందు చెప్పినం. తెలంగాణ మొత్తం ఇప్పుడు రేవంత్ రెడ్డి మోసాన్ని తెలుసుకుంది.రైతుకు కులం లేదు మతం లేదు. 70 లక్షల మంది రైతులను కేసీఆర్ గారు పదేళ్లు కడుపులో పెట్టుకొని చూసుకున్నారు.73000 కోట్ల రూపాయల రైతుబంధు పైసలు రైతుల ఖాతాల్లో వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈ భారత దేశంలో కెసిఆర్ ఒక్కరే.స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతు చనిపోతే అతని కుటుంబానికి 5 లక్షల భీమా ఇచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..మేనమామ లెక్క ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష రూపాయలు ఇచ్చిండు.200 రూపాయల పెన్షన్ ను పదిరెట్లు పెంచి 2000 రూపాయలు చేసిండు కేసీఆర్.రేవంత్ రెడ్డి నిజాయితీగల మోసగాడు.రేవంత్ రెడ్డిది సిగ్గు ,లజ్జ లేని బతుకు కాబట్టే తెలంగాణ ప్రజలు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నా కూడా పట్టించుకోకుండా ఉంటున్నడు.42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేసిండు.రైతు భరోసా 15000 ఇస్తానని అన్నదాతలను మోసం చేసిండు.12000 ఇస్తానని రైతు కూలీలను మోసం చేసిండునెలకు 2500 ఇస్తానని ఆడబిడ్డలను మోసం చేసిండు చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానన్నాడు. లగ్గం చేసుకుంటే తులం బంగారం ఇస్తా అనీ వాళ్లను మోసం చేసిండు. ఇలా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి విజయవంతంగా మోసం చేస్తూనే ఉన్నాడు. కాంగ్రెస్ 420 పాలనలో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గురుకుల పాఠశాలలను నడపడం చేతకాని సన్నాసి రేవంత్ రెడ్డి. ఇప్పటికి 56 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం విషాదకరం. కాంగ్రెస్ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. ఎన్నికలకు ముందు కెసిఆర్ రైతుబంధు కోసం ఉంచిన పైసల్నే రేవంత్ రెడ్డి వేసిండు అంతేకానీ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క రూపాయి కూడా రైతు భరోసా కింద ఇవ్వలేదు. ాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒక్కో ఎకరానికి 17500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకొని తెలంగాణ ప్రజలు నిలదీయాలి. ఎన్నికల తర్వాత దాదాపు 1000 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సంపాదించింద్రు. ఆ భూముల రేట్లు పెంచుకోవడానికి ఇప్పుడు కొత్తగా పెద్ద రోడ్డు వేయాలని ప్లాన్ చేస్తున్నాడు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి ఫికర్ లేదు. పచ్చకామెర్ల వానికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. మీరు బ్యాగులతో దొరికారని%ొ%అందరూ మీ లాగానే బ్లాక్మెయిల్ దందాలు చేస్తారని సెటిల్మెంట్లు, దందాలు చేస్తూ బ్రతుకుతున్నారని అనుకోవడం తప్పు. ఐఏఎస్ ఐపిఎస్ అధికారులు మన దేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముకలు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు600 కోట్ల రూపాయలు ఇస్తే సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కారం అవుతుంది. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే పని కల్వకుర్తి ప్రాంతం నుంచే మొదలుపెట్టాలి.



మహా కుంభ మేళాలో పుణ్య స్నానం ఆచరించిన అనంతరం సతీసమేతంగా త్రివేణి సంగమంకు హారతులు ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

– తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి త్రివేణి సంగమం

## కనులవిందు చేస్తున్న చండీ హవనం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహెూత్సవాన్ని పురస్కరించుకొని షటస్థల బ్రహ్మ 108 శ్రీ శ్రీ శ్రీ శివ యోగి శివాచార్య మహాస్వామి వారి సాహిద్యమున 7 రోజు లో పాటు కొనసాగుతున్న చండీ హవనంలో భాగంగా ఆరవ రోజు పూజ గురువర్యులు కరకమల అమలచేత చండీ హవనంలో ఆహుతులు సమర్పించారు. మహాలక్ష్మి మహా సరస్వతి మహాకాళి త్రిశక్తి స్వరూపిణి అయినటువంటి చండీ దేవి రాక్షసులపై విజృంభించి లోకమంతా సుభిక్షంగా ఉండాలని చండీ అవతారం తెచ్చింది అని స్వామీజీ అన్నారు. ఆశ్రమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమం అదేవిధంగా భక్తులందరూ కూడా సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గొప్ప సంకల్పంతో ఈ చండీ హవనాన్ని నిర్వహిస్తున్నట్లు గురూజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలు స్వామి , విజయ్ స్వామి, ఓంకార్ , రవి స్వామి, రాజస్వామి, భక్తులు పాల్గొని అమ్మవారికి హవనం పొడి సమర్పించి మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు అని నిర్వాహకులు తెలియజేశారు.

# వచ్చే నెల రెండో తేదీ నుంచి రంజాన్ ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడండి: మంత్రి పొన్నం ప్రభాకర్

**● రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టండి**

**● జీహెచ్ఎంసీ, పోలీస్ , వాటర్ వర్క్స్ , ఎలక్ట్రిసిటీ , ఆర్ అండ్ బి ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**● శాంతి భద్రతల విషయంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి**

**● రంజాన్ ఏర్పాట్ల సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** మార్చ్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా,, బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆరవ ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాల్ లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యల పై దిశా నిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ రంజాన్ నెల లో నగరంలో పరిశు భ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు ,ఈద్గా ల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు ,తాత్కాలిక లైట్ ల ఏర్పాటు చేస్తామని జీహెచ్ ఎంసీ కమిషనర్ తెలిపారు. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్ , రాయల్ మాస్క్ , మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జిహెచ్ఎంసి ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మసీదు ల వద్ద ప్లాస్టిక్ కవర్ ల పంపిణీ చేస్తున్నామన్నారు. అన్ని డిపార్ట్మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని తెలిపారు. వాటర్ వర్క్ మసీదులు , ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ లో ఏర్పాటు , తాగునీటి అవసరాల దృశ్య ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు. మసీద్ లకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృశ్య విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మసీదుల వద్ద ఈద్గల వద్ద విద్యుత్ ఎమర్జెన్సీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మసీదుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు క్యూలైన్ ల కోసం బారికేట్లు ఏర్పాటు చేయడానికి ఆర్ అండ్ బి విభాగం సిద్ధంగా ఉందని అధికారులు వెల్లడించారు. రంజాన్ నెల నేపథ్యంలో ప్రజలకు పాల ఇబ్బందులు లేకుండా ఉండడానికి అవసరాలకు తగిన పాలను సరఫరా చేస్తామని డైరీ అధికారులు తెలిపారు. ముస్లిం ఉద్యోగులకు సాయంత్రం నాలుగు గంటలకే విధులు ముగించేలా ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని జెఏడి అధికారులు తెలిపారు. రంజాన్ పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపింగ్ చేసుకోవడానికి ట్రాఫిక్ ను నియంత్రిస్తూ అర్ధరాత్రి వరకు వీధి వ్యాపారాలు కొనసాగించడానికి అనుమతించాలని పోలీస్ అధికారులను ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు. రంజాన్ పండుగ దృశ్యం ట్రాఫిక్ పేరుతో ఇబ్బందులు కలిగించకూడదని కోరారు. పండగ రోజు ట్రాఫిక్ మళ్లింపుల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. పండగ దృశ్య ప్రజలకు ఇబ్బందులు కలవకుండా వైద్య అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈద్గాలు మసీదుల వద్ద హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు పండగ నిర్వహించుకోవడానికి సమయానికి రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తెలంగాణ మైనారిటీ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరీ తౌసిఫ్ ఇక్బాల్ , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు, ఫహీం ఖురేషి మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ ,తెలంగాణ వక్ఫ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ , హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ గులాం అఫ్జల్ బియబని ,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబెతుల్లా కొత్వాల్ ,మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ , ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్బిన్ హందాన్ , బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి , హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి వివిధ అధికారులు

## ఆర్థిక సహాయం అందజేసి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఫిబ్రవరి 18(తెలంగాణ తెలుగు):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం నూకపెల్లి గ్రామానికి చెందిన చెవులమద్ది స్రవంతి 8 నెలల గర్భివతి బిడ్డతో సహా మృతి చెందిన విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు ఈరోజు నూకపెల్లి గ్రామంలో అంతిమా యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. శ్రీ మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూకట్ పల్లి టి.యూ. డబ్ల్యు.జే యూనియన్‌లో ఒంటెద్దు పోకడ

- సభ్యులకు తెలియకుండా కమిటీ ఏర్పాటు
- నూతన కార్యవర్గాన్ని చూసి కంగుతిన్న యూనియన్ జర్నలిస్టులు
- కార్యవర్గ సమావేశం లేకుండానే నూతన కమిటీ నియామకం



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ప్రకటించిందంటూ, పలువురు సభ్యులు ప్రచారాలు చేయడం పట్ల యూనియన్ సభ్యులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ , ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ కి అందజేయడంతో యూనియన్ కి సంబంధించి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని కూకట్పల్లి విలేకరులు తెలియజేశారు. **సభ్యులకు సమాచారం ఇవ్వకుండా...** కూకట్ పల్లి యూనియన్ కు సంబంధించి సభ్యులుగా ఉన్న వారికి ఎలాంటి సమాచారం లేకుండా నలుగురు కలిసి రాష్ట్ర నేతలను కలిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యామని తెలియజేయడం పట్ల ఆంతర్యం ఏమిటి అని యూనియన్ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కూకట్ పల్లి లో పనిచేసే ప్రతి విలేకరులకు సమాచారం ఇవ్వడంతోపాటు యూనియన్ తరపున మీటింగ్ ఏర్పాటు చేసి అందులో పోటీ చేసిన వారికి మాత్రమే పదవులను కేటాయించాలని రాష్ట్ర నాయకత్వాన్ని యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. **వారం రోజుల్లో నూతన కమిటీ నియామకం...** టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ని కూకట్ పల్లి యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి యూనియన్ లో జరుగుతున్న పలు అంశాలను వారికి వివరించారు. కొంతమంది యూనియన్ సభ్యులు మోసపూరితంగా వ్యవహరించి తాము ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నాయకులం అంటూ రాష్ట్ర నాయకుల వద్దకు వచ్చి నియామక పత్రాలు అందుకున్నారని వీటి పైన వెంటనే విచారణ జరిపించాలని యూనియన్ సభ్యులు అలం నారాయణ ని కోరారు. దీనిపైన స్పందించిన ఆయన యూనియన్ వ్యవహారానికి సంబంధించి త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటుకు తానే ముందుకు వస్తానని తెలియజేసినట్లు వారు ప్రకటించారు. వారం రోజుల్లో కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి నూతన కార్యవర్గ నియామకంతో పాటు ప్రతి సభ్యుడుతో తాను చర్చించిన తర్వాతే నిర్ణయాన్ని ప్రకటిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రస్తుతం ఎవరైతే కమిటీ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యామని చెప్తున్నారు వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల యూనియన్ కు సంబంధించి తాము అధ్యక్షులుగా ఎన్నికయ్యామంటూ నియామక పత్రం అందుకున్న వాటిని రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్ పల్లి విలేకరులు తెలియజేయడంతో వెంటనే ఎన్నికలు పెడతానని అల్లం నారాయణ ప్రకటించారు . యూనియన్ విషయంలో ఎటువంటి ప్రచారాలు నమ్మవద్దని త్వరలోనే నూతన కమిటీ నియామకం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 20 సూత్రాల అమలు పటిష్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- జిల్లాలో 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి అధికారులతో సమీక్ష
- వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను అధిగమించాలి



**కడప ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, సి. ఆదినారాయణ రెడ్డి లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో.. 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లలో జరిగిన పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ సమీక్షలో... వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ ఏ2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న... 10 అంశాలైన 1. జీరో పావర్టీ, 2. ఎంప్లాయిమెంట్, 3. స్కిల్ %డ% హ్యూమన్ రిసోర్స్ డెవెలప్మెంట్, 4. వాటర్ సెక్యూరిటీ, 5. వ్యవసాయం - అధునాతన సాంకేతికత, 6. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, 7. కాస్ట్ ఆప్టిమైజెషన్, 8. ప్రొడక్ట్ పర్ఫెక్షన్, 9. స్వచ్ఛ ఆంధ్ర, 10. డీప్ టెక్ - ఆల్ వాక్స్ ఆఫ్ లైఫ్.. అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. అంతేకాకుండా... ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, గరీబ్ కళ్యాణ అన్న యోజన తదితర అంశాలపై చైర్మన్ సమగ్రంగా సమీక్షించారన్నారు.కాగా.. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను.. సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలని.. చైర్మన్ తెలిపారన్నారు.తాజాగా.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు.గతంలో కూడా.. "జలశక్తి అభియాన్ - క్యాచ్ ది రైన్ : 2022" అమలులో భాగంగా.. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతి ఫలితంగా.. జిల్లాలో విస్తృతంగా వాన నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాల శాతం ఆశించిన స్థాయికంటే అధిక అందుకోగలిగామన్నారు. జిల్లా అటవీశాఖ, నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న టీమ్ వర్క్ సత్ఫాలితలను అందిస్తోందన్నారు. 2018లో "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. జలశక్తి అభియాన్ నిర్వహణలో 2020కి గాను.. జాతీయ స్థాయిలో మన జిల్లాకు ద్వితీయ దక్కిందని, అంతేకాకుండా.. 2018లో జాతీయ మొదటి వాటర్ అవార్డుల్లో మొదటి స్థానం దక్కగా, 2019లో కూడా.. సౌత్ జోన్ విభాగంలో మొదటి స్థానం దక్కిందని గుర్తు చేశారు. అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో సబ్ కమిటీల పర్యవేక్షణ సాగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు నిరంతరం జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో కృషి చేస్తోందని వివరించారు.అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారనుందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్‌ల తనిఖీ



**కడప రూరల్ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు కడప నగరం శంకరాపురం లో గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ ఫర్ గర్ల్స్ హాస్టల్, శంకరాపురం లో గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ నెంబర్ 2, కడప నగరం మద్రాస్ రోడ్ నందు గల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నెంబర్ 3, కడప నగరం మరియాపురం నందుగల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ నెంబర్ 2, కడప నగరం ప్రకాష్ నగర్ నందుగల గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వంటశాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూమ్ను, పరిసరాలను, టాయిలెట్స్ లను మొదలగు వాటిని పరిశీలించడం జరిగినది, తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి సదుపాయాలను మరియు భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలను వివరించారు,ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, వార్డెన్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ జన్మదిన వేడుకలు



**ఓబులవారిపల్లి 18(తెలుగు వెలుగు):** రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు ఆరవ శ్రీధర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ముఖ వారి పల్లి గ్రామంలో కూటమి నాయకులు మరియు ముక్క రూపానందరెడ్డి కుటుంబ సభ్యులు అభిమానులు జన సందేహం మధ్య అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు అంతేకాకుండా ప్రజా సంక్షేమములు ముందుకెళుతూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారానికి మార్గాలు చూపుతున్న కూటమి నాయకుల మధ్య జన్మదిన వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి దేవస్థానం కోసం మాజీ సర్పంచ్ స్థలం కేటాయింపు



**ఉరవకొండ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఉరవకొండ మండల పరిధిలోని మోపిడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నెట్టెం నారాయణప్ప దంపతులు గ్రామ శివార్లలో ఉన్న తన సొంత స్థలాన్ని కేటాయించారు. భక్తులతో కలిసి ఆయన గుడి నిర్మాణ ఆవశ్యతకు కావలసిన స్థలాన్ని కొలతలు వేయించారు. తన అభీష్టాలు అయ్యప్ప స్వామి నెరవేర్చాడని ఆపదలో ఉన్నప్పుడు ఆయన దారి చూపించాడని అందుకే గ్రామంలో గుడి నిర్మాణానికి తన సొంత స్థలాన్ని ఉచితంగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గుడి నిర్మాణానికి తాను తమ కుటుంబ సభ్యులు వంతు సహాయ సహకారాలు అందజేస్తామని మాజీ సర్పంచ్ నిత్యం నారాయణప్ప దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, టిడిపి మండల నాయకుడు జంగిడి గోవిందు పాల్గొన్నారు.

# వైభవంగా స్వాతి నక్షత్ర వేడుకలు



**తొండూరుఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** తొండూరు మండలంలోని పాటి మీద వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి నవ నారసింహ స్వామి స్వాతి నక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి నాగరాజశర్మ ఉదయం స్వామివారికి అభిషేకము మరియు స్వామివారి పారాయణం పట్టించుతూ స్వామివారికి అలంకారం నిర్వహించారు. తదనంతరము నరసింహ స్వామి విగ్రహం కు సాలాభిషేకం పంజామృతం నైవేద్యములతో స్వామివారికి పూజ నిర్వహించి స్వామివారిని ఉత్సవమూర్తులై రతంలో ఊరేగింపుగా గుడి చుట్టూ స్వామివారిని ఊరేగింపు చేయడం జరిగింది.తరువాత మండలంలోని చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. లక్ష్మీ నరసింహ స్వామికి ఇష్టమైన స్వాతి నక్షత్రంను ప్రతి నెల ప్రజలు ఎంతో ముఖ్యమైన దినముగా భావించి ప్రజలు గ్రామస్తులు ఈ కార్యక్రమంను స్వాతి నక్షత్రం రోజును పండగలాగా చేసుకుని పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తారు . ప్రతినెల ఒక భక్తుడు పూజా కార్యక్ర మం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది.గుడికి వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదమును ఏర్పాటు చేయడం జరిగింది.

# 23న న్యూరో వైద్య శిబిరం

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

**వేంపల్లె ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఈనెల 23న ఉచిత న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. అవోపా, నవీన్ న్యూరో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఈనెల 23 ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ నరాల సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్వీ నవీన్ ప్రసాద్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివిధ పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు అవోపా కార్యవర్గాన్ని సంప్రదించాలని కోరారు.

# అశ్వ వాహనంపై శ్రీరంగనాథ స్వామి దర్శనం



**పులివెందుల ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీరంగనాథ స్వామి వారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అయ్యవారిపై అలకబూనిన అమ్మవార్లు శ్రీదేవి ,భూదేవిలు అలిగి వెళ్లడంతో అశ్వవాహనమెక్కి వారిని బుజ్జగించేందుకు శ్రీ రంగనాథ స్వామి ఒక్కడే అస్వాహనంపై కొలువు తీరారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణల నేతృత్వంలో గ్రామ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. సోమయ్యపల్లి కృష్ణ రాజేష్ శర్మ, ఉపర్చకులు శశిధర్ శర్మ ,నాగ పనింద్ర శర్మ, రాజసింహల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు కార్యవర్గ సభ్యులు దశరథరామయ్య, మాధవాచారి ,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం,
19 ఫిబ్రవరి 2025





## జీవ వైవిధ్య పంటలతో నేలకు సారం

**ఉరవకొండ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** జీవవైవిధ్య పంటల సాగుతో నేలకు సారం లభిస్తోందని లక్ష్మానాయక్ తెలిపారు. ఉండబండ గ్రామంలో రైతు సుధాకర్ పొలంలో 0.75 ఎకరాల్లో వేయడం జరిగింది ఈ ప్రోగ్రాంలో పాల్గొనడానికి జిల్లాస్థాయి నుంచి సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్ బీడు భూముల్లో 5 ప్రధాన పంటలు 1.ఆముదం 2.సజ్జ 3.కంది 4 గోరుచిక్కుడు 5.అనుములు వీటితో పాటు 20 రకాల జీవ వైవిధ్య పంటలను రైతుతో వేయించాడు ఈ పంటల ద్వారా నేల సారవంతమై తద్వారా ఖరీఫ్ లో వేయబోయే పంటల దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని తెలియజేసారు. ఉరవకొండ డివిజన్ లో అన్ని ప్రకృతి వ్యవసాయ గ్రామంలో రైతులతో సాగు చేయించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ నుంచి వచ్చిన సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ నవీన్ కుమార్ సురేష్ ఉరవకొండ డివిజన్ మాస్టర్ ట్రైనర్ ధనుంజయ విడపనకల్ మండల యాంకర్ తొలిసే నాయక్ సంధ్య ఉండబండ గ్రామ నాయకుడు వన్నూరుస్వామి రైతులు పాల్గొనడం జరిగింది.

## యాడికి మండలంలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలపంపిణీ



**యాడికి ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** యాడికి మండల పరిధి లో వేములపాడు వద్ద ఉన్నకే జీ బీ వీ బాలికల విద్యాలయం లోమరియు యాడికి పట్టణం లోని నెంబర్ 2 పాఠ శాలలో,ఇతర పాఠ శాలల లో.. తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయఅంధత్వనివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులలో 49 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందచేశారు.కార్య క్రమం లో కే జీ బీవీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ కొమ్ము నిర్మల , ఉపాధ్యాయనీలు జీ .జ్యోతి, పీ.మహేశ్వరి , ఏ ఎన్ ఎం లక్ష్మి నారాయణమ్మ,యం. పీ .పీ.ప్రధానోపాధ్యాయులు టీ. ఇందిరమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు . కే . సీ.పెద్దన్న, తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉద్యాన సాగుపై రైతులు ఆసక్తి చూపాలి



**పత్తికొండ రూరల్ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఉద్యాన పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపాలని మండల ఉద్యాన అధికారి డి. దస్తగిరి అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హొసూరు గ్రామము లో రైతులకు ఉల్లి పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా మండల వ్యవసాయ అధికారి వెంకట రాముడు పాల్గొన్నారు. ఉల్లి పంటలో విత్తనాల ఎంపిక లో భాగంగా మేలు రకము విత్తనాలను హైబ్రిడ్స్ విత్తనాలను వాడుకోవాలని తెలియజేశారు. ఎత్తు నారుమడులలో పంట సాగు చేయడం వల్ల దిగుబడి పెంచుకోవచ్చు అని తెలిపారు. ఉల్లిలో వచ్చు కుళ్ళు తెగులు గురించి క్లుప్తంగా రైతులకు తెలియజేశారు. వాము పంట యొక్క మెలకువలు, దిగుబడి ఎలా పెంచుకోవాలని రైతులకు క్లుప్తంగా వివరించారు. మండల వ్యవసాయ ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: డిడి రమణయ్య

**రుద్రవరం,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** పశు సంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు రమణయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన పశువైద్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు పోషించుకుంటున్న మూగజీవాలకు జబ్బుచేసి వైద్యశాలకు వస్తే సత్వరమే వైద్య సేవలను అందించేందుకు సిబ్బంది అందుబాటులోనే ఉండాలన్నారు. మూగజీవాల ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తూ విధులకు దుమ్మా కొట్టే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారుఏడి గిడ్డయ్య ,సిబ్బంది ఉన్నారు.

# రథ నిర్మాణానికి గ్రహణం

- నిద్ర మత్తులో శ్రీ నారసింహుడు
- పంచ లోహ విగ్రహాల చోరీపై చోద్యం చూస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహుడు
- రథ నిర్మాణానికి ఇద్దరు కీలక వ్యక్తులు రూ 30లక్షలు డిమాండ్
- ఆదాయం అధికం.. అభివృద్ధి శూన్యం











**ఉరవకొండ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** అనంతపురం జిల్లాలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథ నిర్మాణానికి గ్రహణం పట్టింది. రథానికి చెదలు తొలచి తేదీ 29 ఏప్రిల్ 2023న కుప్పకూలి బోల్తా పడింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర మహిమతో ఏ ఒక్క భక్తునికి గాయాలు ప్రాణహాని జరగలేదు. మన జన ప్రగతి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశోధించి రథ పరిస్థితి, దుస్థితి ఎప్పటికప్పుడు కథనాల ద్వారా వెలుగులోకి తెచ్చింది. అయితే దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వెరసి రథం కుప్ప కూలిపోయింది. రథం కూలీ బోల్తా పడిన దుర్ఘటనతో దేవస్థాన అధికారులు చేసేదిలేక ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా కదిరి దేవస్థానం నుంచి రథాన్ని తెప్పించి ఆ సంవత్సరం రథోత్సవాన్ని ముగించారు. నూతన రథ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. రూ 1.78 కోట్లకు గౌతమ్ రెడ్డి అనే గుత్తేదారు దక్కించుకున్నారు. రూ1.38 కోట్లకు తయారీదారునితో ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారు. తయారీ నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. రథ తయారీకి దేవస్థానానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు సైంధవుల్లా అడ్డుకట్ట వేస్తున్నారు. చెరో వ్యక్తికి రూ 15 లక్షలు గుడ్ విల్ చెల్లించి రథ నిర్మాణ పనులు చేసుకోవాలంటూ ఆ ఇరువురు తయారీదారునికి హుకుం జారీ చేశారు. దీంతో డ్యామిట్ కథ అడ్డం తిరిగింది. ఇంత పెద్ద మొత్తంలో గుడ్ విల్ చెల్లిస్తే తాను నాణ్యమైన కలపకు బదులు నాసిరకమైన కలప వినియోగించాల్సి వస్తుందంటూ తయారీదారుడు నెత్తి నోరు మొత్తుకున్నాడు. అలాగే రథ నిర్మాణ భాగస్వామిగా కర్ణాటక రాష్ట్రం కొప్పలంకు చెందిన వ్యక్తిని చేర్చుకోవాలని తయారీదారునిపై ఒత్తిళ్లు తెచ్చారు. కీలక వ్యక్తులు తయారీదారునికి మధ్య పెద్ద ఎత్తున వాదోపవాదాలు జరిగాయి. ఈ క్రమంలో కీలక వ్యక్తి ఓ రాజకీయ నాయకుని పేరు ప్రస్తావ-నకు తెచ్చారు. అతని బాబుకు చెప్పుకున్న తాను తగ్గేదే లేదంటూ హెచ్చరించారు.. ఆ కీలక వ్యక్తి ఉద్యోగంలో ఈనాడు కొనసాగుతున్నాడు అంటే ఆ సోదరుల చలువే అందుకు కారణం. ఈ మొత్తం వ్యవహారాన్ని సెల్ ఫోన్ లో చిత్రీకరించాడు. అయితే దేవాదాయ శాఖ అధికారి ఆ రికార్డింగ్ మొత్తాన్ని డిలీట్ చేయించారు. రథ నిర్మాణానికి గ్రహణం పట్టింది. రథ నిర్మాణ నిర్లక్ష్యానికి కారకులు గుత్తేదారా? లేక తయారీదారా? దేవస్థానంలో పనిచేసే ఆ ఇద్దరు కీలక వ్యక్తులదా? అంటూ భక్తులు దాతలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. నూతన రథ నిర్మాణం కోసం కోటి ఆశలతో, కోటి కళ్ళతో ఎదురు చూస్తున్న దాతల, భక్తుల ఆశలపై అభివృద్ధి విరోధకులు నీళ్లు చల్లారు. విరాళాలు, హుండీ ఆదాయం, భూమి గుత్తలతో నానాటికి స్వామి ఆదాయం ఎగిసిపడుతోంది. అయితే అభివృద్ధి మాత్రం నానాటికి అడుగంటుతోంది. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనలే లేవు. పెన్హోబిలంలో జింకల పార్క్ ఏర్పాటు ఊసే లేదు. దేవస్థాన ఆవరణంలో అడుగడుగునా అపరిశుభ్రత తాండవిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు.ఇక అక్రమార్కుల భారతం పట్టాల్సిన శ్రీ లక్ష్మీనరసింహుడు నిద్రమత్తులో జోగుతున్నారు. ఆయన పంచలోహ విగ్రహాలు చోరీకి గురి అయినప్పటికీ ఆయన పట్టించుకోవడం లేదు. దీనితో దేవతలకే దిక్కు లేకుండా పోతోందనే విమర్శలు సైతం గుప్పిస్తున్నారు.ఇది ఇలా ఉంటే పెన్హోబిలంలో నగదు దొంగతనాలు, బంగారు గొలుసు దొంగతనాలు, వాహన చోరీలతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. గుడ్ విల్ విభేదాలతో బ్రేక్ పడిన రథ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి దాతల,భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చూడాల్సిన ఆవశ్యకత అటు దేవస్థాన ఉన్నతాధికారుల పైన, రాష్ట్ర మంత్రివర్యుల పైన ఎంతైనా ఉంది.

## రాయదుర్గం రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు కల్పించండి: రైల్వే డిఆర్ఎం,కు కాలవ విజ్ఞప్తి



**బొమ్మనహాల్ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** రాయదుర్గం రైల్వేస్టేషనులో మౌలిక సౌకర్యాలు కల్పించాలని హుబ్లీ డివిజన్ రైల్వే మేనేజరు బేలా మీనాకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. హుబ్లీలోని డివిజన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆమెను కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం రైల్వే స్టేషన్ కొత్త భవనంలో కనీస వసతుల కల్పనకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని విస్తరించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని విన్నవించారు. ప్రయాణికులకు 24గంటలు సమాచారం అందేలా వ్యవస్థ మెరుగు పర్చాలని , సమాచార బోర్డులో రైళ్ల రాకపోకల సమగ్ర వివరాలు పొందుపర్చాలన్నారు. రైళ్లు ఆగినప్పుడు కోచ్ పొజిషన్ తెలియచేసే ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే క్యాటరింగ్ ద్వారా అల్పాహారం వసతులు, రాయదుర్గం పట్టణ పరిధిలో రైల్వే ట్రాక్ కు ఇరువైపులా పశువుల నియంత్రికలు ఏర్పాటు చేయాలని కోరానన్నారు. కోవిడ్ సమయంలో రద్దైన తిరుపతి- కదిరిదేవరపల్లి రైలును ప్రస్తుతం గుంతకల్లు వరకే పరిమితం చేశారని, దీన్ని తిరిగి రాయదుర్గం, బళ్ళారి మీదుగా పునరుద్ధరించాలని కోరానన్నారు. అలాగే హొస్పెట్ నుండి బెంగళూరు మధ్య నడుస్తున్న రైలును పునరుద్ధరించాలన్నారు. రాయదుర్గం మీదుగా వెళు తున్న యస్వంతపూర్ - టాటానగర్, మైసూరు - టాటానగర్, యస్వంతపూర్ - జైపూర్ రైళ్లను రాయదుర్గం స్టేషన్లో ఆపాలని కోరామన్నారు. బళ్ళారి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం మధ్య ప్రత్యేక డెమో ట్రైన్ నడపాలని విన్నవించామన్నారు. హైద్రాబాద్, సికిందరబాద్ నుండి మైసూరు, బెంగళూరు, మంగళూరు వరకు కొత్త రైళ్లు నడపాలని కోరినట్లు కాలవ వివరించారు.

## పెన్నోబిలంలో ద్విచక్ర వాహనం చోరీ



**ఉరవకొండ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):-** మండల పరిధిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్హోబిలం వంతెన సమీపంలో ఓ రైతు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లినట్లు బాధిత వర్గాల సమాచారం. కొన్ని నెలల క్రితం దేవస్థానం దిగువన ఉన్న ఓ దుకాణంలో నగదు బంగారం అపహరించుకొలిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే దేవస్థానానికి వచ్చిన ఓ భక్తురాలి మెడలోని బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లారు. దేవస్థాన ఆవరణంలో దొంగతనాలు నిత్య కృత్యాలుగా మారాయనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన దర్జీ శ్రీనివాస్ రావు ఇంట్లో 25 తులాల బంగారం, 1,60,000 నగదు అపహరణకు గురైంది. దొంగలు దొంగతనాలు నానాటికి పెరుగుతున్నప్పటికీ రికవరీలపై పోలీసులు దృష్టి పెట్టడం లేదు. పోలీసు నికా వైఫల్యమే ఎందుకు కారణమని బాధితులు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆంటీ తెప్ట స్క్వాడ్ నియమించి దొంగతనాల నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉంది.

## పంచాయతీ స్థలాక్రమణలపై చర్యలు చేపట్టాలి



**ఉరవకొండ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** పట్టణంలోని పంచాయతీకి చెందిన ఆంధ్ర హ్యాండ్లూమ్స్ కు కేటాయించిన స్థలం అమ్మకం అక్రమాలపై విచారణ చేపట్టి తక్షణమే తక్షణమే తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ మంగళవారం మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ కు, సర్పంచుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బ్యాళ్ల ప్రసాద్ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఉరవకొండ పట్టణం సర్వే నంబర్ 530( %జూ% ) లో గ్రామ పంచాయితీ పబ్లిక్ స్థలం 2025 సంవత్సరం లో ఆంధ్ర హ్యాండ్లూమ్స్ కి కేటాయించారు,అయితే ఈ స్థలం ప్రజలకు ఉపయోగపడక పోక అన్యాక్రాంతానికి గురి అయ్యిందని బ్యాళ్ల ప్రసాద్ ఆరోపించారు.ఈ స్థలాన్ని కేటాయించిన ఆంధ్ర హ్యాండ్లూమ్కి సంబంధించి వ్యక్తి 13 సెంట్లు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకొని డబ్బులు సొమ్ము చేసుకొన్నట్లు ప్రసాద్ ఆరోపించారు , పంచాయతీ స్థలాల కేటాయింపు అర్హత గ్రామపంచాయతీకి లేదు ప్రభుత్వ స్థలాలకు చైర్మన్గా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారు. నిబంధనలకు నీళు వదిలి ఇది అక్రమ కేటాయింపుగా. ఆంధ్ర హ్యాండ్లూమ్ యజమాని తన బాబు సంపాదించిన సంత స్థలంగా అమ్మకం చేసి అక్రమాలకు పాల్పడ్డారు.ఈ స్థలం ప్రైవేట్ మార్కెట్ విలువ ఒక్కో సెంటు ధర, 5,00,000 పలుకుతుంది, పంచాయతీ స్థలాన్ని తక్షణమే తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బ్యాల ప్రసాద్ పంచాయతీ అధికారి పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు.

## టైక్వాండో పోటీల్లో బెల్ట్ గ్రీటింగ్ సాధించిన విద్యార్థులకు ప్రశంసలు

**కర్నూలు ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** పదంపాడు రోడ్డు వెంకయ్య పల్లిలో ఉన్న రవీంద్ర గ్లోబల్ స్కూల్ విద్యార్థులు టైక్వాండో పోటీల్లో పాల్గొని బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు. పోటీలలో పాల్గొని సాధించిన విద్యార్థులకు వైస్ చైర్మన్ వంశీధర్ సర్టిఫికెట్లు, బెల్టులు విద్యార్థులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల కర్నూల్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ టైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారని,మా విద్యార్థులు బెల్టులు సర్టిఫికెట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆత్మరక్షణ కొరకు టైక్వాండో, క్రీడలను సాధన చేయాలని తెలియజేశారు. ఈ పోటీలో 8 మంది విద్యార్థులు జయదీప్ గౌడ్, వసంత గౌడ్, దుర్గా సాయి, సుహాస్, వినేక్, రోహిత్, హరి నందన్, ఖ్యాతి పాల్గొనగా అందులో ఎల్లో బెల్ట్ లు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జి సుప్రియ సీఈవో ప్రిన్సిపాల్ ముంతాజ్, టీచర్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ శివ మాస్టర్లు టి అజయ్ పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రతి హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు

**● భీమదేవరపల్లి మండలం వంగరలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలికల పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసిన కలెక్టర్**
**● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**






**హనుమకొండ, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ప్రతి హాస్టల్ లో నిబంధనల్ మేరకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పివి రంగారావు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కళాశాలను హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాలలోని విద్యార్థినుల తరగతి గదులు, డార్మెట్రీ, వంట గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని ప్రిన్సిపల్ ఆఫ్రిన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తున్నారా అని అడిగారు. పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థినులకు, పాఠశాలలో సమకూరిన సదుపాయాల వివరాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలోని వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కళాశాలలో రూ. 24 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. హాస్టల్ లో మెష్ డోర్ల ఏర్పాటుకు ఆర్డర్ ఇవ్వగా త్వరలోనే వాటిని అమర్చనున్నట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ మరమ్మతు పనులు పూర్తికానున్నాయని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన డైట్ ప్రకారం హాస్టల్ విద్యార్థినులకు అందించే భోజన పట్టికను పాఠశాలలో డిస్ప్లే చేయడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారా అని వివరాలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఉదయం హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 109 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. రెండు మూడు గురుకుల పాఠశాలలకు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా జిల్లా స్థాయి అధికారులు హాస్టల్స్ ను సందర్శించి భోజనం చేయడంతో పాటు అక్కడి పరిస్థితులను తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల చివరి వారం జిల్లాస్థాయి కమిటీ సమావేశమవుతున్నట్లు చెప్పారు. అధికారులు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తుండగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైందని, ఈ పథకం కింద మంజూరైన నిధులతో అదనపు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం జిల్లాలో ఎంపికైన 19 పాఠశాలలకు రూ. 2 కోట్ల 20 లక్షలు మంజూరయ్యాయని, ఇందులో రూ. 1 కోటి 50 లక్షలు పాఠశాలల్లో వివిధ వసతులు కల్పనకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి వసతుల కల్పనకు మిగతా నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా జడ్పీ ఇతర పాఠశాలలో కాకుండా ఐదు వరకు హాస్టల్స్ను సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో ఉన్న నిధులతో సమకూర్చుతున్నట్లు చెప్పారు. రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా హాస్టల్స్ లో ఉండాలని నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా, అదేవిధంగా శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్, అధికారులతో సమావేశమై పాఠశాల కళాశాల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు చెందిన విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం హాస్టల్లో విద్యార్థినులు, డీఈఓ, మహిళా ఉపాధ్యాయిను లతో రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా డీఈవో వాసంతి, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో సునీత రాణి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి



**● విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి ● రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి ● 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి ● ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి ● వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు ● ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కి సన్నద్ధం కావాలి ● ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు ● ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన సిఎస్ ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



**హనుమకొండ, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి తెలియజేయాలన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి రూ. 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పోందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ..ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్మార్ట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. జిల్లాలో తాగునీటి సమస్య లేదని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేతిపంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని డివిజన్లకు ధర్మసాగర్ నుండి నీటి సరఫరాను చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 24 నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్లలో అదనంగా 21 నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూట మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది...

**● జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి.. ● బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి... ● మోదీ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంది.. ● బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి...**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున స్థానిక బిజెపి ముఖ్య నేతలు మరియు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతుందని , ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా,నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపి యే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీ లు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్లు లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీ, .అంతర్జాతీయ స్థాయి లో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తో నే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందనీ, .కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి కటకం లోకేష్ పాదం శివరాజ్ మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటు అంజి రెడ్డి కె వేయాలని విజ్ఞప్తి

**- సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** 27న జరగబోయే పట్టభద్రులఎమ్మెల్సి ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ మాజీ కన్వీనర్ రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జుక్కల్ అసెంబ్లీ పరిధిలోనీ బిచ్కుంద మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి. అభ్యర్థి చిన్నమైలు అంజిరెడ్డి కి వేసి మద్దతు తెలపాలని కోరిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 19 ఫిబ్రవరి 2025


# 850విద్యార్థుల భవిష్యత్‌కు బాసటగా నిలిస్తే గులాం అహ్మద్‌పై సోషల్ మీడియాలో విషప్రచారం

**● గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ అండగా నిలిచారు ● ఖాజా మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి తమపై దౌర్జన్యం చేస్తేనే ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిశాం ● హుదా స్కూల్ ను మూసివేయించి నవాబ్ స్కూల్ బ్రాంచ్ ఏర్పాటుకు కుట్ర జరిగింది ● తప్పుడు పత్రాలని, బోగస్ అగ్రిమెంట్ అని అసత్య ప్రచారం చేశారు ● మెల్రోజ్ స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్థికి అసలు వారసులం మేమే.. ● బ్రతికి ఉన్నప్పుడు బాగోగులు చూడనోళ్లు.. చనిపోయాక వారసులం అంటున్నారు ● అంత్యక్రియలు వదిలి ఆస్థి పత్రాలన్నీ మాయంచేశారు ● దివంగత అబ్దుల్ రజాఖ్ ను పక్కనబెట్టి కాకుండా బషీరోద్దీన్ పేరుతో ఫత్వా తెచ్చారు ● గులాం అహ్మద్ పై, హాఫీజ్ యూసుఫ్ పై, సాజిద్ ఖాన్ పై జరుగుతున్న విష ప్రచారాన్ని ఖండించండి ● ఆస్థి వారసుడు అబ్దుల్ ముఖీత్, హుదా స్కూల్ సెక్రటరీ ముజాహిద్ లతీఫ్ స్పష్టీకరణ...**

**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** నగరంలోని హూదా హైస్కూల్ పై దౌర్జనానికి దిగిన ఖాజా మినాహాజోద్దీన్, ఫసియుద్దీన్ నవాబ్, అలీముల్లా ఖురేషి, రజియుల్లా ఖురేషీల తీరు సరికాదని, విద్యా సంస్థను ఇబ్బందులు పెట్టొద్దని చెప్పిన అంశంపై, 850మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పై, సున్నీ మర్కజీ మిలాద్ కమీటీ అధ్యక్షుడు హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్ పై, పనిగట్టుకుని మిన్హాజోద్దీన్, అలీముల్లా ఖురేషి, మరికొందరు సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని, వీటిని కరీంనగర్ ప్రజలు నమ్మవద్దని, ఎంఐఎంను ఒడిస్తామని, రాజకీయ ప్రత్యర్థుల వలె మారి, అసభ్యకరంగా దిగజారడు వీడియోలను పోస్ట్ చేస్తున్నారని, వీరి తీరును సభ్య సమాజం ఖండించాలని హుధా స్కూల్ సెక్రటరీ అబ్దుల్ రబ్ ముజాహిద్ లతీఫ్ అబ్దుల్, స్కూల్ బిల్డింగ్ యావత్తు ఆస్థి అసలు యజమాని అబ్దుల్ రజాక్ అసలు వారసుడు అబ్దుల్ ముఖిత్ లు వెల్లడించారు. మంగళవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముజాహిద్ లతీఫ్ మాట్లాడుతూ..మిన్హాజుద్దీన్, ఖురేషీల గుండాగిరికి వ్యతిరేకంగా, బాధితులకు మద్దతుగా మాత్రమే గులాం అహ్మద్ వ్యవహరిం




చారని, ఇందులో అతడి స్వార్థం ఏమి లేదన్నారు. ఖాజా మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి కి సంబంధించిన కుటుంబ సభ్యులు తమపై జులుం, దౌర్జన్యం చేసిన అంశంలో ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని తాము హైదరాబాద్ వెళ్లి కలవడం జరిగిందని, ఈఅంశంలో ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ తమను పోలీసు డిజిపి వద్దకు తీసుకెళ్లి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారన్నారు. ఈనేపథ్యంలో కరీంనగర్ ఎంఐఎం పార్టీకి బాధ్యుడిగా ఉన్నటువంటి గులాం అహ్మద్ హుస్సేన్ ను హూధా స్కూల్ కు సంబంధించిన అంశంలో బాధితులకు మద్దతుగా ఉండమని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ఓవైసీ ఆదేశాల మేరకు గులాం అహ్మద్ హుస్సేన్ తమకు సాయం చేశారని పేర్కొన్నారు. ఓవైసీ సాయంతో, గులాం అహ్మద్ హుస్సేన్ కృషితో తమ స్కూలు ఇబ్బందులు తొలగిపోయాయని, లేకుంటే 850 మంది విద్యార్థుల భవిష్యత్తు రోడ్డున పడేవారన్నారు. ఇది చూసి ఓర్వలేక ఖాజా మినహాజద్దీన్, అలీముల్లా ఖురేషి తో పాటు మరికొందరు కలిసి కుట్రతో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ద్వారా గులాం అహ్మద్ హుస్సేన్ పై అతని స్నేహితుడైన హాఫీజ్ యూసఫ్ పై అసభ్యకరమైన వీడియోలను సోషల్ మీడియాలో అసత్యాలతో పోస్టులు చేసి విష ప్రచారానికి తెర లేపడం జరిగిందన్నారు. హుదా స్కూల్ ను మూసి వేయించి, నవాబ్ స్కూల్ రెండవ బ్రాంచ్ తెరిచేందుకు కుట్రలు జరిగాయని,ఈకుట్రలను తిప్పికొట్టిన గులాం అహ్మద్ పై విష ప్రచారం చేస్తున్నారన్నారు. తాము చేసుకున్న అగ్రిమెంట్ తప్పు అని, తప్పుడు పత్రాలతో బోగస్ అగ్రిమెంట్ చేసుకున్నామని, తమపై అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. దివంగత అబ్దుల్ రజాఖ్ వారసుడైన అబ్దుల్ ముఖీత్ మాట్లాడుతూ యావత్తు ఆస్థికి అసలు వారసులం తామేనని, అబ్దుల్ రజాక్ తమ పెద్దనాన్న అని ఇతడికి సంతానం లేకుంటే బషీరుద్దీన్ అనే వ్యక్తిని పెంపకం తెచ్చుకున్నారని చెప్పారు. ఇస్లాంలో పెంపకందారులకు ఎలాంటి వాటా ఉండదన్నారు. బషీరుద్దీన్ కుమారుడు రియాజ్ అని, రియాజ్, ఇఫ్ఫత్ యాస్మిన్ దంపతులకు పిల్లలు లేకుంటే సమీర్ అనే వ్యక్తిని సాదుకున్నారని చెప్పారు. ఇఫత్ యాస్మిన్ బ్రతికి ఉన్నప్పుడు బాగోగులు చూడనటువంటి మినహాజోద్దీన్, అలీముల్లా ఖురేషి లకు సంబంధించిన ఇరు కుటుంబాలు, చనిపోయాక ఆస్తి కోసం వచ్చి దౌర్జన్యం చేస్తున్నారని చెప్పారు. తాము కూడా వారసత్వం కోసం కోర్టులో దావా వేశామన్నారు. అంత్యక్రియలు వదిలిపెట్టి ఆస్తి పత్రాలు అన్ని మాయం చేసి దివంగత అబ్దుల్ రజాక్ అసలు యజమానిని పక్కనపెట్టి బషీరుద్దీన్ పేరుతో ఇస్లామిక్ ఫత్వా తెచ్చారని ఆరోపించారు. ఇట్టి యావత్తు ఆస్తికి అబ్దుల్ రజాక్ సోదరుని కుమారులమైన మేమే వారసులమని చెప్పారు. హూదా స్కూల్ ఈబిల్డింగ్లో నడిస్తే తమకు అభ్యంతరం లేదని, కోర్టు ద్వారా తాము వారసులమనే ఆర్డర్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో హూధా స్కూల్ అధ్యక్షుడు అహ్మద్ అబ్దుల్ అజీమ్, స్కూల్ వైస్ చైర్మన్ ఖాలీద్ లతీఫ్, అబ్దుల్ రజాఖ్ సోదరుడి కుమారులు ఎంఏ లతిఫ్, షెహబాజ్ మొయిజ్, హాబీబ్ శానావాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టం కట్టాల్సిందే...

**● బీసీల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం.. ● పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్..**

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్ట బధ్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ అన్నారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ




ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం అనేది స్పష్టం... ఈరోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం బిఆర్ఎస్ మరియు బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుంది తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుంది కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించింది.. రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపుమేరకు రేవంత్ రెడ్డి గారు మరియు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి తిరుపతి రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, నాయకులు కొలగాని అనీల్, తదితరులు పాల్గొన్నారు.

# అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలకు అటానమస్ గుర్తింపు

**● అనుబోస్ కళాశాల చైర్మన్ భరత్ కృష్ణ**




**కొత్తగూడెం జిల్లా ,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** కొత్తగూడెం జిల్లా (పాల్వంచ),అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాండ్స్ కమిషన్ జేఎన్టీయూల ద్వారా ప్రతిష్టాత్మకమైన స్వయం ప్రతిపత్తి గుర్తింపు లభించిందని తద్వారా తమ బాధ్యత మరింత పెరిగిందని అనుబోస్ కళాశాల చైర్మన్ భరత్ కృష్ణ అన్నారు కళాశాలకు స్వయం ప్రతిపత్తి గుర్తింపు లభించిన సందర్భంగా సోమవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమర్థత ఆధునిక మౌలిక వసతులు అనుభవం కలిగిన అధ్యాపకుల కృషి ద్వారానే ఈ ఘనత సాధించామని సుమారు ఐదేళ్లపాటు ఈ హోదా ఉంటుందని మేకింగ్ ఇండియా నినాదంతో తమ కళాశాల ద్వారా సరికొత్త ఉత్పాదనలు తయారు చేసే స్థాయికి విద్యార్థులను సిద్ధం చేసేందుకు కృషి చేస్తామన్నారు, స్వయం ప్రతిపత్తి ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను కోర్సులను మార్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి స్వయం ప్రతిపత్తి కళాశాలగా గుర్తింపు పొందడం ఆనందంగా ఉందని సహకరించిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ అవని ప్రిన్సిపాల్ డాక్టర్ రవి,వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, అకాడమిక్ డైరెక్టర్ సుబ్బారావు వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కల్చరల్ ఫెస్ట్

**భీమారం,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** ఎర్రగట్టు గుట్ట వద్ద గల శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాల కల్చరల్ ఫెస్ట్ 2025 మంగళవారం హనమకొండ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కె. సదానందం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూ పాటు అన్ని రంగాల్లో రాణించాలని, తమ లక్ష్యాలు చేరుకునే వరకు ఇష్టంతో కష్టపడి చదువుకోవాలని, మహిళలకు అన్ని రంగాల్లో మంచి అవకాశాలు ప్రస్తుత కాలంలో ఉన్నాయని, వాటిని సద్వినియం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెంకట్ కుమార్, ప్రిన్సిపల్ రాజు, డైరెక్టర్స్ శివ, తిరుపతి, అధ్యాపకులు రాజేంద్రప్రసాద్, సంపత్, జమాల్, కృష్ణ, రమేష్ నాగరాజు, ప్రకాష్ రెడ్డి, రాకేష్, లింగారెడ్డి, మౌనిక, అనిత, నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ బ్యాంక్ కాలనీకు చెందిన చిన్నారి అద్భుత ప్రతిభ...

**- మ్యాథమెటిక్స్ స్క్వేర్స్ క్యూబ్స్‌లో వరల్డ్ రికార్డ్.**



**కరీంనగర్,ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** కరీంనగర్ కు చెందిన 12 ఏళ్ళ చిన్నారి మనీష్ జ్ఞాపకశక్తిలో అద్భుత ప్రతిభ కనబరిచింది. మ్యాథమెటిక్స్ స్క్వేర్స్ క్యూబ్స్ విభాగంలో జీనియస్ వరల్డ్ రికార్డు సాధించారు. కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో జీనియస్ వరల్డ్ రికార్డ్ సాధించిన సందర్భంగా ఉపాధ్యాయులతో పాటు పలువురు అభినందించారు. రికార్డు సాధించడానికి సహకరించిన ట్యూషన్ సార్ వేణు కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు చిన్నారి. జీవితంలో మరెన్నో ప్రపంచ రికార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు మనీష్ తెలిపారు.

# టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని సన్మానించిన టేకుమట్ల మండల బిఆర్ఎస్ నేతలు



**టేకుమట్ల ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా టీచర్ ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా టేకుమట్ల మండలంలోని కేజీ వి బి టేకుమట్ల పాఠశాల యందు వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలంలోని నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను ఘనంగా సన్మానించి తనకు మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బిఆర్ఎస్ నేతలు మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, చిట్యాల మాజీజెడ్పిటిసి గొర్రె సాగర్, వైస్ ఎంపీ పీ పోతన వేన ఐలయ్య మాజీ ఎంపీటీసీ ఆది రఘు, మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్, బిలకంటి ఉమేందర్రావు, రాజేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలి

**- జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్**



**చిట్యాల, ఫిబ్రవరి 18(తెలుగు వెలుగు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ రకాల రికార్డులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివి విద్యార్థులందరూ అత్యుత్తమ మార్కులతో పాస్ కావాలని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు సెక్టోరియల్ ఆఫీసర్ రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి జవాబులను తెలుసుకున్నారు విద్యార్థులలో విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కూచనపల్లి శ్రీనివాస్ బొమ్మ రాజమౌళి నీలిమ రెడ్డి సుజాత విజయలక్ష్మి కల్పన ఉస్మానాలి మౌనిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూధం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు



# నివురుగప్పిన అవినీతి నిప్పు !




మంత్రులు కమిషన్లు లేనిదే పనిచేయడం లేదన్న బిజెపి ఆరోపణలు..ఇప్పుడు కాంగ్రెస్ పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. ప్రతి పనికి 10 నుంచి 15 శాతం కమిషన్ ముట్టచెప్పుకోవాల్సిన దౌర్భాగ్యం ఏర్పడిందని అంటున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ఈటెల రాజేందర్ తదితరులు తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇది నిజమా అని ఆలోచించే సమయం ఆసన్నమయ్యింది. కెసిఆర్ ప్రభుత్వ అవినీతి గురించి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. అలాగే కాంగ్రెస్ అధిష్టానం కూడా నిధుల కోసం తెలంగాణపై ఆధారపడుతోందన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను సంతృప్తి పరిచేందుకు ఇక్కడ కమిషన్ల కక్కుర్తి మొదలయ్యిందన్న ఆరోపణలు నిజంగానే బాధ కలిగించేవిగా ఉన్నాయి. ఓ రకంగా విపక్ష బిఆర్ఎస్‌కు ఇది అందివచ్చిన అస్త్రం. ఏమాత్రం సమాచారం దొరికినా పట్టుకుని ఏకిపారేసేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. ఇకపోతే బిల్లులు మంజూరుకు ఓ మంత్రి భార్య నేరుగా కమిషన్లు డిమాండ్ చేస్తోందని కూడా అక్కడా ఇక్కడా గ్రామాల్లో కూడా జనం చర్చించుకుంటున్నారు. బిఆర్ఎస్ అవినీతిపై పోరాడుతున్న కాంగ్రెస్ తానే ఈ బురదలో కూరుకుంటే ఇక చేసేదేమీ లేదు. అలాగే కేంద్రానికి కప్పం కట్టేందుకు అవినీతి కూపంలో దిగితే ప్రజలు గమనిస్తూనే ఉంటారు. బిఆర్ఎస్ ఇలా చేసే మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌ను అవినీతి పార్టీగా ముద్రవేసి పాలన చేస్తున్న కాంగ్రెస్ కూడా మూల్యం చెల్లించుకోక తప్పదు. తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని సామెత ఉంది. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మీదపడి ఏడుస్తున్నారని ఇంతకాలం బిఆర్ఎస్ ను విమర్శించి, మనం కూడా అదే ఊబిలో దిగితే కాంగ్రెస్ పార్టీని కూడా ప్రజలు నమ్మరు. ఇంతకాలం బిఆర్ఎస్ పదేళ్ల పాపాల గురించి మాట్లాడారు. ఇప్పుడిక కాంగ్రెస్ అవినీతి గురించి చర్చ మొదలయితే ఆ పార్టీని కాపాడడం కష్టమే. ఎందుకంటే మంత్రులపై సిఎం రేవంత్‌కు పట్టు లేదన్న విమర్శలు వస్తున్నాయి. నిప్పులేనిదే పొగరాదు. బిజెపి చేసిన ఆరోపణలను రేపు బిఆర్ఎస్ చేస్తుంది. అలాగని కాంగ్రెస్ మడిగట్టుకుని కూర్చున్న పార్టీ కాదు. అవినీతిలో ఆరితేరిన చేయి దానిది. ఇంతకాలం తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పడం లేదని ప్రజలు బిఆర్ఎస్‌ను నిందిస్తున్నారు. వారి పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పాలని, ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పారని అడుగుతూ వచ్చారు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలని అన్నారు నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా ఎంతోకాలం నమ్మించలేరు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగాల్సిందే. రేవంత్ అయినా, రాహుల్ అయినా అవినీతి వ్యయహారంఆలపై చర్చ చేయాల్సిందే. కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదస్ మున్సీ కూడా వాటాల కోసం డిమాండ్ చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇప్పటి వరకు ఇవన్నీ ఆరోపణలే కావచ్చు. కానీ నిజం బయటపడితే భగ్గున మండుతుంది. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా రచ్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే బిఆర్ఎస్ పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. మరోవైపు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం కూడా ఆ పార్టీని దెబ్బతీసింది. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం చూస్తున్నాం. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇప్పుడు కాంగ్రెస్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం ఉన్నా లేకున్నా రచ్చ చేసేందుకు బిజెపికి తోడు బిఆర్ఎస్ కూడా ముందుకు రావడం ఖాయం. ఇప్పటికే కాంగ్రెస్ పాలనా వైఫల్యాల ఆధారంగా కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. బిసి కులగణన,రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. దీనిపైనా పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కాంగ్రెస్ అవినీతి వ్యవహారం అంటూ బిజెపి నేతలు విమర్శలు చేయడం సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని ఆరోపించినంత మాత్రాన ఆరోపణల తీవ్రతను తగ్గించలేం. ఈ క్రమంలో తెలంగాణలో తమపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా మంత్రులు జాగ్రత్తగా ఉండాలి. ప్రజా సమసయలపై శ్రద్ధ పెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ ఇప్పటికే అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని కెటిఆర్ గతంలోనే హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చూపగలవు. అందుకు రాజకీయ నేతలు సిద్దమా కాదా అన్నది చెప్పాలి.

# అమెరికా ఫస్ట్ విధానంతో ..పట్టు బిగించే యత్నం




- ప్రపంచం మీద పెద్దన్న పెత్తనం కోసం ట్రంప్ వెంపర్లాట

**వాషింగ్టన్,ఫిబ్రవరి18:** రెండోసారి ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచం మీద అమెరికా ఆధిపత్యం సాధించాలన్న పట్టుదల కనిపిస్తోంది. అక్రమ వలసదారులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయడం, సుంకాలు పెంచడం, వివిధ దేశాల్లో జోక్యం చేసుకోవడం వంటివన్నీ ఆయన దూకుడు వ్యవహారాన్ని కనబరుస్తున్నారు. వీసా నిబందనలు కఠినంగా అమలు చేయాలని చూస్తున్నాడు. తమగడ్డపై పిల్లను కంటే అమెరికా పౌరసత్వం రాకుండా ఆదేశాలు ఇచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాలుగా నిర్ణయాలు తీసుకుంటున్నాడు. మాటల్లో, చేతల్లో తన లక్ష్యం ఆధిపత్యం అన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. ఎక్కడా కూడా అయన రాజీ ధోరణి వ్యక్తం చేయడం లేదు. సుంకాల తగ్గింపు కుదరదని మోడీకి మొహం మీదే చెప్పేశాడు. తన దేశ హితమే ముందు అన్న విధంగా అమెరికా ఫస్ట్ సిద్దాంతాన్ని ప్రకటించుకున్నాడు. అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింతగా బలోపేతం చేసేందుకు వాణిజ్యం మీద దృష్టి సారించినట్లుగా కనిపిస్తున్నది. ప్రధానంగా సుంకాల మీద దృష్టి కేంద్రీకరించాడు. ఒకవైపు ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపాలని కోరుతూనే, గాజాపై కబ్జాకు ఉపక్రమించే పరిస్థితి చూస్తున్నాం. దశాబ్దాలుగా భారతదేశంలో ఇతర దేశాల జోక్యం అంగీకరించని ఇండియాకు చైనాతో ఉన్న వివాదం పరిష్కరిస్తామని కూడా పేర్కొన్నాడు. గతంలో ఒబామా కాలంలో ఇదే విషయం ప్రస్తావనకు వస్తే, అప్పటి పీఎం మన్మోహన్ సింగ్ సున్నితంగా తిరస్కరించారు. ఏ దేశంతోనైనా నేరుగా చర్చించి తన సమస్యను తాను పరిష్కరించుకునే సత్తా ఇండియాకు ఉందని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'గాజా' మీద ఇజ్రాయెల్ యుద్దాన్ని అక్కడి ప్రధాని నెతన్యాహును ఒప్పించి ఆపించానని చెప్పాడు. షరతుల ప్రకారం హమాస్ వద్ద, అటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఇరుపక్షాల ఖైదీలను విడతలవారీగా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజా మీద యాజమాన్య హక్కు తనకు ఉంటుందని అక్కడ సముద్రపు ఒడ్డున రిసార్టులు, ఇతర ఏర్పాట్లు చేస్తామని, అందుకు గాజాను ఖాళీ చేయాలని ట్రంప్ తెలిపాడు. ట్రంప్ ప్రకటన నెతన్యాహుకు ఆమోదమే. ఎందుకంటే గాజా నుంచి జనాన్ని ఖాళీ చేయించడమే ఆయన లక్ష్యం. ఇక్కడ వీరిద్దరి ఉద్దేశం ఒక్కటే అని తేలిపోయింది. క్రమంలో హమాస్ తమ వద్ద ఉన్న, అఖరి ఆయుధమైన ఖైదీల విడుదల విషయంలో కొంత ఆలస్యం చేయడమేకాక యుద్ధం, దాడులు మళ్ళీ గాజా ఖాళీ చేయించే విషయంలో నెతన్యాహు, ట్రంప్ కలిసి దాడి చేసే అవకాశం ఉందని అప్రమత్తం అవుతున్నట్టు కనిపిస్తోంది. మరోవైపు తాము గాజా విడిచి ఎటు పోతామని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఫిబ్రవరి 15న హమాస్ నిర్బంధంలో ఉన్న ఇజ్రాయెల్ ఖైదీలను విడుదల చేయాలని ట్రంప్ వార్నింగ్ జారీ చేశాడు. దీంతో మళ్ళీ గాజా మీద దాడి తప్పదా అనే పరిస్థితి నెలకొన్నది.కొన్నిచోట్ల దాడులు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే గాజాలో పాలస్తీనీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. 92 శాతం గృహాలు, 70 శాతం పెద్ద భవనాలు, ఆసుపత్రులు నేలమట్టం అయ్యాయి. నిరాశ్రయులు ఉండడానికి షెల్టర్ లేదు. గాజా పునర్‌నిర్మాణానికి పదిహేను ఏండ్లకు పైగా పడుతుంది. అయితే, యుద్ధం, బాంబుల వల్ల భూమి పనికి రాకుండా అయ్యిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో గాజాను కబ్జా చేసే పనిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నాడు. అయితే, తాజాగా ట్రంప్ మాటలను చైనా ఖండిస్తూ ముమ్మాటికీ గాజా పాలస్తీనా ప్రజలదే అని పేర్కొంది. ట్రంప్ ఆలోచన ప్రపంచ దేశాలలోని మెజారిటీ ప్రజలు విమర్శిస్తున్నారు. మొత్తానికి ట్రంప్ వ్యవహారం ప్రపంచంపైన ఆధిపత్యం సాధించే దిశగా కొనసాగుతోంది. వాణిజ్యంలోనూ అమెరికా నవంబర్ వన్?గా రాణించాలని తహతహలాడుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. బ్రిక్స్ దేశాలు ఏం చేస్తాయో వేచిచూడాలి.

## బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత

# యూనస్ ఓ ఉగ్రవాది



- దేశానికి తిరిగి వస్తా..ప్రతీకారం తీర్చుకుంటా
- కార్యకర్తలకు మాజీ ప్రధాని హసీనా ఓదార్పు

**ఢాకా,ఫిబ్రవరి18:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ ఓ ఉగ్రవాది అంటూ ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఘాటు విమర్శలు చేశారు. అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ఓ బహిరంగ కార్యక్రమంలో.. హసీనా జూమ్‌కాల్ ద్వారా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె కార్యకర్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. తాను బంగ్లాకు తిరిగి వస్తానని, పార్టీ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. 'అవామీ లీగ్ పార్టీ నాయకులు ఓపికగా.. ఐక్యంగా ఉండాలి. నేను నా దేశానికి తిరిగి వస్తా. పార్టీ కార్యకర్తల మృతికి ప్రతీకారం తీర్చుకుంటా. గతంలో మాదిరిగానే అందరికీ న్యాయం చేస్తా. జులై- ఆగస్టుల్లో జరిగిన నిరసనల్లో మరణించినవారు పోలీసుల కాల్పుల కారణంగా చనిపోలేదు. ఇప్పుడు పోస్టుమార్టం నిర్వహిస్తే నిజాలు రుజువు అవుతాయి. విద్యార్థులు చేసిన ఆందోళనలకు అనేకమంది పోలీసులు, అవామీ లీగ్ కార్యకర్తలు, విద్యావంతులు, కళాకారులు హత్యకు గురయ్యారు. అయినా యూనస్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. దేశాన్ని నడపడంలో తనకు ఎలాంటి అనుభవం లేదని గతంలోనే ఆయన అంగీకరించారు. అన్ని విచారణ కమిటీలను రద్దు చేసి దేశాన్ని నాశనం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై, అధికారులపై దాడులు చేయడం యూనస్ అసమర్థతకు నిదర్శనం. ప్రణాళికతోనే నా తండ్రి నివాసాన్ని నాశనం చేశారు. మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా.. అల్లర్లు ఆగలేదు. దేశ ఆర్థికవ్యవస్థ సంక్షోభంలో ఉంది. శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి, ప్రజల భద్రత ప్రమాదంలో ఉంది. ఈ ఉగ్రవాద ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆందోళనల్లో మృతిచెందిన పలువురు పోలీసుల కుటుంబాలతో హసీనా మాట్లాడారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. ఈక్రమంలో ఢాకా కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది. మరోవైపు.. యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్ హంట్‌ను ప్రారంభించింది. దేశాన్ని అస్థిరపరిచే కుట్రదారులను, చట్ట ఉల్లంఘనలకు పాల్పడేవారే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేస్తున్నట్లు బంగ్లా హోం మంత్రి తెలిపారు. ఇక, హసీనా ప్రభుత్వంలో పనిచేసిన 41 మంది పోలీసు అధికారులను సోమవారం బంగ్లా ప్రభుత్వం అరెస్టు చేసింది. విద్యార్థుల ఆందోళన సమయంలో వారిని అణచివేశారంటూ 1059 మంది పోలీసు అధికారులను, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగించింది.

# స్కూళ్లలో పల్లీపట్టీల పంపిణీకి ప్రభుత్వం బ్రేక్

- అరటిపండు, గుడ్డు సరఫరాకు కర్ణాటక నిర్ణయం




**బెంగళూరు,ఫిబ్రవరి18:** పల్లీపట్టీలతో పిల్లల ఆరోగ్యానికి చేటు అన్న ఆరోపణలు రావడంతో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఇకనుంచి పల్లీపట్టీల పంపిణీని నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల జరిపిన పరీక్షల్లో వాటిలో అత్యధికంగా చక్కెర, హాని కలిగించే కొవ్వులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇవి పిల్లల ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గడువు తీరిన, సరిగా నిల్వ చేయని పల్లీపట్టీలు కూడా ఉండటంతో పంపిణీని నిలిపివేస్తున్నామని ధార్వాడ్ డిప్యూటీ కమిషనర్ (పాఠశాల విద్య) పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన పథకం కింద పాఠశాలల్లో పల్లీపట్టీలకు బదులుగా గుడ్డు లేదా అరటిపండు పంపిణీ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. 2021 నుంచి మధ్యాహ్నభోజన సమయంలో గుడ్లు తినని పాఠశాల విద్యార్థుల కోసం కర్ణాటక ప్రభుత్వం అరటిపండ్లను లేదా వేరుశెనగ-బెల్లంతో చేసిన చిక్కీలను పంపిణీ చేస్తోంది. 2022 డిసెంబర్‌లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కి పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ అందించిన డేటా ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 2.27 లక్షల మంది పిల్లలు మాత్రమే వీటిని ఎంచుకోగా దాదాపు 80శాతం విద్యార్థులు గుడ్లును ఎంచుకుంటున్నారు.


# ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధం

- నేటినుండి ప్రతిష్టాత్మక టోర్నీ షురూ
- పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న మెగా టోర్నీ
- నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోన్న ఇండియా
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఆఖరు ఐసీసీ టోర్నీ!!
- గంభీర్ కు కీలకం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ






ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. పాకిస్తాన్ ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా, భారతదేశం తన మ్యాచ్‌లను యుఎఇలో ఆడనుంది. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి సెమీ-ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. టై బ్రేకింగ్ నిబంధనలతో పాటు, ఆసక్తికరమైన మ్యాచ్‌ల కారణంగా ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులకు గొప్ప అనుభూతిని అందించనుంది. 017 తర్వాత తిరిగి 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ వన్డే ఫార్మాట్ టోర్నమెంట్‌లో ఎనిమిది అత్యుత్తమ జట్లు పోటీపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్‌ను ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో పాకిస్తాన్ %జం% న్యూజిలాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్‌లో ఆడనుంది. భారతదేశం తన అన్ని మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో ఆడుతుండటం విశేషం. మరోవైపు ఇటీవల కాలంలో ఏ టోర్నీకి లేనన్ని వివాదలు ఈ టోర్నీని చుట్టుముట్టాయి. ముఖ్యంగా భారత జట్టు పాక్ లో పర్యటించడంపై పీఠముడి బిగుసుకుంది. ఎట్టకేలకు ఐసీసీ జోక్యం చేసుకుని, హైబ్రీడ్ మోడల్లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది. అంటే భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోనే జరుగుతాయి. ఇక ఈ ఫార్మాట్ విజయవంతమైతే మరికొంతకాలం వన్డే క్రికెట్ మనుగడ సాగిస్తోంది. ఇప్పటికే చిన్న చితకా జట్లు తప్ప పెద్ద జట్లు వన్డేలను ఎక్కువగా ఆడటం లేదు. గతేడాది భారత్ కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడటం గమనార్హం. కాసులు కురిపించే పొట్టి క్రికెట్ తోపాటు క్రేజ్ ఏమాత్రం తగ్గని టెస్టుల నిర్వహణకే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డులు మొగ్గు చూపుతున్నాయి. ఐదేసి మ్యాచ్ ల చొప్పున టీ20లు, టెస్టు సిరీస్ లను నిర్వహిస్తున్న ఈ బోర్డులు.. వన్డేలను మాత్రం తూతూమంత్రంగా మూడు మ్యాచ్ లతో సిరీస్ లను నిర్వహిస్తున్నాయి. మెగాటోర్నీ విఫలమైతే వన్డేలను కూడా రెగ్యులర్ గా చూసే అవకాశముంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అభిమానులు వన్డేల పట్ల అంత ఆసక్తితో లేరు. ఈ మెగాటోర్నీ ద్వారా ఏదైనా అద్భుతాలు జరుగుతాయో చూడాలి. కాగా టీమిండియా మ్యాచులు దుబాయ్ లో జరగనున్నాయి. ఈ ట్రోఫీని ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో దుబాయ్ లో అడుగుపెట్టిన భారత జట్టు సాధన ప్రారంభించేసింది. గత రెండు రోజుల నుంచి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమి, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నారు. కానీ గత కొంత కాలంగా వీరంతా నిలకడగా రాణించలేకపోతున్నారు. రీసెంట్ గానే ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ తో పాటు రంజీ ట్రోఫీతో కాస్త ఫామ్ లోకి వచ్చారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోని ప్రతీ ఆటగాడు సాధనలో తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారీ షాట్లు బాదడంపై ఫోకస్ పెట్టాడు. ప్రతీ బంతినీ సిక్స్ బాదేందుకు ప్రయత్నించాడు. 5 లేదా 6వ స్థానంలో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు పేసర్ మహ్మద్ షమి, అర్షదీప్ సింగ్ బంతులు సంధించారు. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఆడారు. శ్రేయస్ పవర్ హిట్టింగ్‌పై బాగా ఫోకస్ పెట్టాడు. ఆదివారం ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన బంతి తగిలి గాయపడిన పంత్.. సోమవారం నెట్ సెషన్ లో అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా అంతగా చేయలేకపోయాడు. మరోవైపు రోకోగా పేరు గాంచిన భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఇదే ఆఖరు ఐసీసీ టోర్నీగా నిలవనుంది. ఇప్పటికే వీళ్ల ఫామ్, ఆటతీరు అంతంతమాత్రంగా ఉండటంతో మరో ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే అవకాశం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది 2026 టీ20 ప్రపంచకప్ ఉన్నా, ఆ ఫార్మాట్ కు వీరిద్దరూ ఇప్పటికే గుడ్ బై చెప్పారు. ఇక వన్డే ప్రపంచకప్ 2027లో ఉన్నా, అప్పటివరకు ఫామ్ కాపాడుకుని, ఇదే ఉత్సాహంతో వీరిద్దరూ బరిలోకి దిగేది డౌటే. అప్పటికి రోహిత్ 40వ పడిలోకి చేరుకోగా, కోహ్లీ 39వ పడిలోకి ప్రవేశిస్తాడు. దీంతో ఈ టోర్నీలో సత్తా చాటి, మరో ఐసీసీ టోర్నీని ముద్దాడాలని ఈ ద్వయం భావిస్తోంది. ఒకవేళ ఈ టోర్నీని భారత్ నెగ్గితే, వీరిద్దరి నుంచి ఆశ్చర్యకరమైన నిర్ణయాలు (రిటైర్మెంట్)లాంటివి కూడా రావచ్చు. గతేగాది న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల చేతిలో చావుదెబ్బ తిన్న భారత్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ పై లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో సత్తా చాటింది. ప్రస్తుతానికి గంభీర్ పరిస్థితి బాగానే ఉన్నా, మెగాటోర్నీలో టీమ్ విఫలమైతే మాత్రం అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. గతేడాది ప్రదర్శనపై ఇప్పటికే గంభీర్ పై వ్యతిరేకత రాగా, ఈ మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించడం తప్పనిసరి. లేకపోతే అతనిపై వేటు తప్పకపోవచ్చు. ఈ టోర్నీలో జట్ల విషయానికొస్తే, బలహీన జట్టుతో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది. ఐసీసీ టోర్నీ అంటే రెచ్చిపోయే ఈ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదు. గత కొంతకాలంగా ఆటతీరుతో విమర్శల పాలవుతున్న ఇంగ్లాండ్.. వన్డేల్లో ప్రమాదకరమైన జట్టు. హిట్టర్లతో నిండిన ఈ జట్టు తమదైన రోజున ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. సౌతాఫ్రికా బలంగానే ఉన్నా, బ్యాడ్ లక్కును జేబులో పెట్టుకుని తిరుగుతుంది. ఈ సారైన ఐసీసీ టోర్నీని దక్కించుకోవాలని భావిస్తోంది. ఆఫ్గానిస్థాన్ మ్యాగ్జిమం నాకౌట్ వరకు చేరవచ్చు. ఆతిథ్య పాక్.. బలహీనంగానే కనిపిస్తున్నా.. సొంతగడ్డ అనుకూలత కలిసి రావచ్చు. అస్థిరమైన ఆటతీరుకు కేరాఫ్ అడ్రస్ అయిన పాక్.. ఎప్పుడెలా ఆడుతుందో చెప్పడం కష్టం. న్యూజిలాండ్ ఇటీవల మంచి ఆటతీరును కనబరుస్తున్న ఫైనల్లో తడబడే అలావాటుంది. ఈ బలహీనతకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆఫ్గాన్ లాగే ఆటలో అరటిపండులా ఈ జట్టును పేర్కొనవచ్చు. మ్యాగ్జిమం నాకౌట్ కు చేరే అవకాశముంది, కానీ కష్టమే. ఇక టైటిల్ ను దక్కించుకోడానికి అన్ని రకాలుగా భారత్ కు అవకాశాలున్నాయి. పటిష్టమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్, జట్టు నిండా ఆల్ రౌండర్లు, ఒకే వేదిక పై టోర్నీ అంతా ఆడటం, జట్టంతా సూపర్ ఫామ్ లో ఉండటం సానుకూలాంశాలు. అయితే స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శిస్తే టోర్నీని ఈజీగా కైవసం చేసుకుంటుంది. ఈనెల 19 నుంచి పాక్-కివీస్ మ్యాచ్ తో టోర్నీ ప్రారంభమవుతుండగా, 20న బంగ్లాదేశ్, 23న పాక్, మార్చి 2న న్యూజిలాండ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.



# విశాఖలో 2 ఐపీఎల్ మ్యాచ్‌లు

సుదీర్ఘ విరామం తరువాత విశాఖలో ఐపీఎల్ సందడి నెలకొనబోతుంది. ఈ మేరకు ఈ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎట్టకేలకు విశాఖ వేదికగా రెండు మ్యాచ్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. గత కొద్ది రోజులుగా వన్ డే, టెస్ట్ మ్యాచ్ తప్ప ఐపీఎల్ మ్యాచ్లు విశాఖలో నిర్వహించలేదు. ఈ నేపథ్యంలోనే ఈ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో మార్చి మాసాంతంలో రెండు ఐపీఎల్ మ్యాచ్లు ఉత్తరాంధ్ర క్రీడాభిమానులకు వినోదాన్ని పంచనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 24న తొలి ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇక మార్చి 30న ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ (హైదరాబాద్) జట్ల మధ్య రెండో మ్యాచ్ నిర్వహించనున్నారు. విశాఖలో ఏసీఏ-వీడీసీఏ స్టేడియం ఎన్నో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లకు ఆతిథ్యమిచ్చిన ఘనత దక్కించుకుంది. ప్రశాంతమైన విశాఖ సాగర తీరంలో క్రికెట్ మ్యాచ్లు ఆడేవారితో పాటు తిలకించేందుకు కూడా ఒకవైపు క్రీడాకారులు, మరోవైపు క్రీడాభిమానులు అమితంగా ఇష్టపడతారు. అంతేకాకుండా విశాఖలో మ్యాచ్ ల నిర్వహణ ఎంతో సాఫీగా సాగుతుంది. ఆపై జిల్లా అధికార యంత్రాంగంతో పాటు పోలీసు యంత్రాంగం కూడా క్రికెట్ మ్యాచ్లను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారు.

# స్మృతి సంచలన ఇన్నింగ్స్

- ఆర్సీబీ ఖాతాలో రెండో విజయం



డబ్ల్యూపీఎల్ తాజా సీజన్లో దూకుడు మీదున్న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటుతోంది. టోర్నీలో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. సోమవారం వడొదర వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్ లో ఎనిమిది వికెట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ ను చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ.. 19.3 ఓవర్లలో 141 పరుగులకు ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (22 బంతుల్లో 34, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్. అయితే మిగతా బ్యాటర్లు రాణించక పోవడంతో ఢిల్లీ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. బౌలర్లలో రేణుకా సింగ్, జార్జియా వారెహిమ్ లకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను కేవలం 16.2 ఓవర్లలో 146 -2తో బెంగళూరు ఛేదించింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ స్మృతి మంధాన విధ్వంసకర ఇన్నింగ్స్ (47 బంతుల్లో 81, 10 ఫోర్లు, 3 సిక్సర్లు)తో సత్తా చాటడంతో మరో 22 బంతులు మిగిలి ఉండగానే ఆర్సీబీ విజయం సాధించింది. శిఖా పాండే పొదుపుగాబౌలింగ్ చేసి, ఒక వికెట్ సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండు విజయాలతో పట్టికలో అగ్రస్థానాన్ని మరింతగా ఆర్సీబీ పటిష్టం చేసుకుంది. రేణుక సింగ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. బ్యాటింగ్ కు అనుకూలంగా ఉన్న పిచ్ పై ఢిల్లీ బ్యాటర్లు మెరవలేక పోయారు. ఆరంభంలోనే స్టార్ బ్యాటర్ షెఫాలీ వర్మ డకౌట్ అయ్యింది. కెప్టెన్ మెగ్ ల్యానింగ్ (17) నెమ్మదిగా ఆడింది. ఉన్నంతంలో జెమీమా దూకుడుగా ఆడి ఆ తర్వాత పెవిలియన్ కు చేరింది. ఈ దశలో అన్నాబెల్ సదర్లాండ్ (19), వికెట్ కీపర్ బ్యాటర్ సారా బ్రైస్ (23) జట్టును ఆదుకునే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఈ మ్యాచ్ లో ఐదుగురు ఓవర్ సీస్ ప్లేయర్లతో ఢిల్లీ బరిలోకి దిగడం విశేషం. ఆస్ట్రేలియాకు చెందిన ల్యానింగ్, సదర్లాండ్, జెస్ జోనాసెన్ , దక్షిణాఫ్రికాకు చెందిన మారిజానే కాప్, స్కాంట్లాండ్ ప్లేయర్ సారా బ్రైస్ లకు తుదిజట్టులో చోటు కల్పించారు. బౌలర్లలో కిమ్ గార్త్, ఏక్తా బిస్త్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేజింగ్ లో ఆర్సీబీకి అదిరే ఆరంభం దొరికింది. స్మృతి దూకుడైన ఆటతీరు ప్రత్యర్థి బౌలర్లు బెంబేలెత్తారు. బౌండరీల వర్షం కురిపించి, కేవలం 27 బంతుల్లోనే స్మృతి ఫిఫ్టీ చేసుకుంది. స్మృతి జోరుకు పవర్ ప్లేలోనే 57 పరుగులును పిండుకున్న ఆర్సీబీ.. వంద పరుగులను కేవలం 10 ఓవర్లలోనే సాధించింది. మరో ఎండ్ లో ఓపెనర్ డేని వ్యాట్ హెూడ్జ్ (42) యాంకర్ రోల్ పోషిస్తూ, స్మృతికి ఎక్కువగా స్ట్రైక్ ఇచ్చింది. దీంతో తొలి వికెట్ కు రికార్డు స్థాయిలో 107 పరుగులు జతయ్యింది. మరో ఎండ్ లో స్మృతి రెచ్చిపోవడంతో టార్గెట్ వేగంగా కరుగుతూ వచ్చింది. విజయానికి మరో 9 పరుగుల దూరంలో ఉండగా స్మృతి ఔటయ్యింది. స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో ఆమె ఔటయ్యింది. ఎలీస్ పెర్రీ (7 నాటౌట్), రిచా ఘోష్ (11 నాటౌట్)) జట్టును వేగంగా విజయ తీరాలకు చేర్చారు. తెలుగు ప్లేయర్ అరుంధతి రెడ్డికి ఒక వికెట్ దక్కింది.



# జట్టును వీడిన భారత్ బౌలింగ్ కోచ్

- వ్యక్తిగత కారణాలతో మోర్నీ మోర్కెల్ దూరం

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమ్ఇండియాకు షాకింగ్ న్యూస్? అందింది. ఆ జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల దుబాయ్ వీడారు. తన తండ్రి మరణం వల్ల ఆయన దుబాయ్ నుంచి స్వదేశానికి పయనమైనట్లు క్రికెట్ వర్గాల సమాచారం. ఈ విషయం తెలుసుకున్న క్రీడాభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఈనెల 15న టీమ్ఇండియాతో పాటు మోర్కెల్ దుబాయ్ చేరుకున్నాడు. అక్కడ జరిగిన కొన్ని ట్రైనింగ్ సెషన్లలోనూ పాల్గొన్నాడు. అయితే సోమవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు మాత్రం మోర్కెల్ రాలేదు. అయితే అనివార్య కారణాల వల్ల అతడు జట్టును వీడినట్లు ఆ తర్వాత వార్తలు వచ్చాయి. కానీ అతడు ఎప్పుడు తిరిగి వచ్చే దానిపై ఇంకా క్లారిటీ లేదు. అతడు లేకపోవడం ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియాకు ఓ పెద్ద లోటేనంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆ తర్వాత తన తండ్రి మరణంతో మోర్నీ మోర్కెల్ దుబాయ్ నుంచి స్వదేశానికి పయనమైనట్లు సమాచారం అందింది. అయితే అతడు తిరిగి ఎప్పుడు వస్తాడనే విషయంపై మాత్రం స్పష్టత రాలేదు. ప్రస్తుతం మోర్నీ మోర్కెల్ జట్టుతో లేకపోవడం.. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు లోటేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రజత్‌ను కెప్టెన్‌గా నియమించడం సమర్ధనీయమే

- మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తాజాగా తమ కెప్టెన్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024 మెగావేలానికి ముందు ఆటగాళ్లను విడిచి పెట్టి విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్ లను రిటైన్ చేసుకుంది. ఇప్పుడు రిటైన్ చేసుకున్న ఆటగాళ్లలో రజత్ ను కెప్టెన్ గా ప్రకటించి, అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. నిజానికి గతేడాది కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ ను రిలీజ్ చేసినప్పుడే కోహ్లీని కెప్టెన్ గా ప్రకటిస్తారని అందరూ గెస్ చేశారు. అందరి అంచనాలను తల కిందులు చేస్తూ, రజత్ ను కెప్టెన్ గా ప్రకటించింది టీమ్ యాజమాన్యం. ఇక ఆర్సీబీ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ క్రికెటర్ కమ్ కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ సమర్థిస్తున్నాడు. ఈ నిర్ణయం కోహ్లీకి మేలు చేస్తుందని వ్యాఖ్యానించాడు. తనపై ఎలాంటి ఒత్తిడి లేకుండా క్రికెట్ ఆడగలడని తెలిపాడు. గతేడాది టీ20ఐలకు రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆసక్తికరంగ ఉండబోతుంది వ్యాఖ్యానించాడు. భారత టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ, కోహ్లీలు భారత క్రికెట్ కు బ్రాండ్ల వాంటివారని, వచ్చే ఐపీఎల్ సీజన్లో ఇద్దరిపై కెప్టెన్సీ భారం లేకపోవడంతో స్వేచ్ఛగా ఆడతారని మంజ్రేకర్ తెలిపాడు. వీరిద్దరూ గతేడాది టీ20ఐల నుంచి నిష్క్రమించారని, దీంతో మరింతగా ఫియర్ లెస్ క్రికెట్ ఆడతారని విశ్లేషించాడు. ఇక ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టుకు ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. 17 సీజన్లుగా ఆడుతున్న ఒక్క టైటిల్ గెలవకపోయినా, ప్రతి ఏడు ఫ్యాన్ బేస్ పెరుగుతుందే తప్ప తరగడం లేదు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆ జట్టు తరపున ఆడుతుండటంతో సీజన్ జరుగుతున్నప్పుడల్లా ఈ సాలా కప్ నమ్దే అనే స్లోగన్ వినిపించడం పరిపాటిగా మారిపోయింది. అందరూ ఊహించినట్లుగా కాకుండా రజత్ ను కెప్టెన్ గా ఎన్నుకుని షాకిచ్చింది. నిజానికి కోహ్లీని ఈ సీజన్ కు కెప్టెన్ గా చేస్తారని అందరూ భావించగా, అందుకే మెగావేలంలో శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ లాంటి కెప్టెన్సీ మెటీరియల్ ప్లేయర్లు ఉన్నప్పటికీ వారిని కొనుగోలు చేయలేదని విశ్లేషించారు. తాజా నిర్ణయంతో ఆర్సీబీ కొత్త వ్యూహాన్ని రచించినట్లు తెలుస్తోంది. నిజానికి తమ టీమ్ విషయానికి వస్తే కెప్టెన్సీపై పెద్దగా ఆలోచించబోమని జట్టు డైరెక్టర్ మో బొబాట్ పేర్కొన్నాడు. తామంతా జట్టుగా విజయాలు సాధిస్తామని భావిస్తామని, అందులో ప్రత్యేకంగా కెప్టెన్ గా ఎవరుండాలనే విషయంలో అంతగా ఆలోచించబోమని, క్రికెట్ అనేది టీమ్ ప్లే అని, దానికి కట్టుబడే నిర్ణయాలు తీసుకుంటామని తెలిపాడు. మైదానంలో చురుకుగా కదిలి, యాక్టివ్ గా ఉండే కోహ్లీలాంటి ప్లేయర్ కు కెప్టెన్సీ అనే టైటిల్ అవసరం లేదని, నిత్యం జట్టును ముందుకు నడిపిస్తుంటాడని వ్యాఖ్యానించాడు. కోహ్లీలో నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని, దీంతో రజత్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదని పేర్కొన్నాడు.

బుధవారం,
19 ఫిబ్రవరి 2025

తెలుగు-వెలుగు



# అల్లుఅర్జున్‌తో రోమాన్స్ చేయనున్న జాన్వీకపూర్



ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ నటించిన పుష్ప-2 మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప తర్వాత బన్నీ ఏం సినిమా చేయబోతున్నాడనే చర్చ సాగుతున్నది. సమాచారం మేరకు అల్లు అర్జున్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఓ సినిమా చేయనున్నాడనే వార్త తెగ వైరల్‌గా మారింది. అయితే, ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉందని.. ఈ మూవీని పక్కన పెట్టి బన్నీ తమిళ ప్రముఖ దర్శకుడు అట్లీతో సినిమా చేయనున్నాడని ప్రచారం జరుగుతున్నది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ, అలనాటి అందాల తార శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్‌ను హీరోయిన్‌గా తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. చాలారోజులుగా బన్నీతో అట్లీ సినిమా చేయాలనుకుంటున్నాడు. ఇద్దరి కాంబోలో హై యాక్షన్ సినిమా తెరకెక్కించనున్నట్లు టాక్ నడుస్తున్నది. త్వరలోనే వివరాలను ప్రకటించనున్నారు. ఇక అల్లు అర్జున్‌తో జాన్వీ కపూర్ రొమాన్స్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఈ విషయంపై ఇప్పటి వరకు ఎవరూ అధికారిక ప్రకటన చేయలేదు. జాన్వీ కపూర్ తెలుగులో జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది.



# ఫౌజీలో యువరాణిగా ఆలియాభట్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, హను రాఘవపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఫౌజీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఇమాన్ ఎస్మాయిల్ నటిస్తుంది. ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు సమాచారం. అందుకే ఈ మూవీ టైటిల్ 'ఫౌజీ' అయితే బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథతో రానుండగా బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కీలకమైన బ్రిటిష్ యువరాణి పాత్రలో బాలీవుడ్ నటి ఆలియా భట్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. యువరాణి పాత్ర ఈ సినిమాలో కీలకం కావడంతో.. ఆలియా భట్‌ని తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ నటిస్తున్నాడు.



# మంచు మనోజ్ అరెస్టు..?

మంచువారి ఇంట వివాదం కొనసాగుతూనే ఉంది. హీరో మంచు మనోజ్‌ను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది. తిరుపతిలోని ఇంట్లో ఉన్న మనోజ్‌ను అదుపులోకి తీసుకుని భాకరాపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కుటుంబ వివాదంలోమోహన్ బాబు చేసిన ఫిర్యాదు ఆధారంగానే అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. కాగా, భాకారాపేట సమీపంలోని ఉర్జా రిసార్ట్‌లో మనోజ్ బస చేస్తున్నారు. సోమవారం రాత్రి 12 గంటల తర్వాత పెట్రోలింగ్‌లో భాగంగా మనోజ్ వద్దకు వెళ్లిన పోలీసులు.. ఆయన్ను పలు ప్రశ్నలు అడిగారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. ఇక్కడ సెలబ్రిటీలకు అంత సురక్షితం కాదని సూచించారు. అయితే పోలీసుల డ్రామా అంటూ వారి తీరును తప్పుపట్టిన మనోజ్.. నేను ఇక్కడ విశ్రాంతి తీసుకుంటే మీకేంటి ఇబ్బంది అంటూ నిలదీశారు. వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తున్నది.

# భాగ్యశ్రీకి వరుస ఆఫర్లు



ఔరా అనిపించే ఔరంగబాద్ అందం భాగ్యశ్రీ బోర్సే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ అగ్ర కథానాయకుడు సూర్య సరసన నటించే ఛాన్స్ ఈ ముద్దుగుమ్మని వరించినట్టు చెన్నై మీడియాలో బలంగా వార్తలొస్తున్నాయి. సూర్య కథానాయకుడిగా తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటైర్టైన్మెంట్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మించనుంది. జీవీ ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా ఖాయం అయ్యిందట. మే నెలలో షూటింగ్ మొదలు కానున్నట్టు సమాచారం. తొలి సినిమా 'మిస్టర్ బచ్చన్' ఫలితం ఎలా ఉన్నా.. భాగ్యశ్రీబోర్సే మాత్రం అందంతో మార్కులు కొట్టేసి యూత్‌ని కట్టిపడేసింది. అందుకే ఈ ముద్దుగుమ్మకు అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా చేస్తున్నది భాగ్యశ్రీబోర్సే. రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. రామ్ పోతినేని హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేం మహేశ్‌బాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ భాగ్యశ్రీనే కథానాయిక. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న 'కింగ్‌డమ్'లోనూ భాగ్యశ్రీనే హీరోయిన్. ఈ లైనప్‌ని బట్టి చూస్తుంటే.. ఈ ముద్దుగుమ్మకు మహర్దశ మొదలైందనిపిస్తుంది.



# పరమేశ్వరన్‌కు 'డ్రాగన్' బర్త్‌డే గిఫ్ట్ అయ్యేనా..?

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే 'అ...ఆ'తో తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో 'ప్రేమమ్'లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. 'అగరొత్తుల కురులే వలగ విసిరేసి' కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది 'కోడి' మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న 'శతమానం భవతి' చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నంది అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన 'రాక్షసుడు' ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన 'రౌడీ బాయ్స్' నుండి అనుపమా కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. 'కార్తికేయ -2'లో పద్ధతి గల పాత్ర చేసినా... 'టిల్లు స్క్వేర్'లో లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది. పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ 'బట్లర్ ఫ్లై' వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్స్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో 'పరదా' సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా 'బైసన్', లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక' వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న 'డ్రాగన్'లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాథన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! 'లవ్ టుడే'తో ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ 'డ్రాగన్' కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు ఇచ్చిన బర్త్ డే గిఫ్ట్ అనుకోవచ్చు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656